
REGD. NO. A. 40
21-3-58
శుక్రవారం

# జమీన్‌రైతు

విళంబి ఉగాది సంచిక



కేంద్ర ఆర్థిక
వ్యవహారాల
శాఖామాత్యులు
డాక్టర్ గోపాలరెడ్డి

# విళంబి సంవత్సర ఫలములు

ఈ సంవత్సరమున జగల్లగ్న వర్షలగ్న రవ్యాదిగ్రహాధి పత్యస్థితి శుభపాప సమానస్థితి వలన ప్రజలు సుఖముగనేయుందురు. కాని అశాంతి ఎక్కువగాయుండును. లాభముకన్న ఋణ వృద్ధియగును. పంటలు బాగుగాపండును. శత్రువృద్ధియు రాజకీయ కలహములు ప్రజా పాలకులకు మనస్తాపము తీవ్రముగాయుండును. ధాన్యాదుల ధరలు పెరిగక సమానధరలు కలిగి ప్రజలకిందుబాటులోయుండును. శత్రువులు సమానస్థులైయుందురు. శత్రువులకే అన్యబలమధికముగాయుండును. మన దేశమునకు ఇతర పరాయి సంపత్తిలేకుండినను, భారతదేశము స్వశక్తిపైననే దేశరక్షణ చేసుకొని సర్వసంపత్తులను చేకూర్చుకొనును. సరిహద్దులాటి సమస్యలు మధ్యవర్తి పరిష్కారమున నెరవేరక కాలయాపన జరుగుచుండును. వర్షములు సకాలమున కురిసి పంటలుపండి ప్రజలు సుఖముగా యుందురు.

## రాజాదినాయకులు

రాజు-శుక్రుడు, మంత్రి-సూర్యుడు, సేనాధిపతి-సూర్యుడు, సస్యాధిపతి-బుధుడు, ధాన్యాధిపతి-అంగారకుడు, అర్ఘాధిపతి-సూర్యుడు, మేఘాధిపతి-సూర్యుడు, రసాధిపతి-శుక్రుడు, నీరసాధిపతి - బుధుడు, పశుపాలకుడు-గోపాలుడు, స్థానసంరక్షకుడు-యముడు, పురోహితుడు-బుధుడు.

## రాజాదినాయక ఫలములు

### రాజు శుక్రుడు

శుక్రుడు రాజైనందున సకాల వర్షములు కురిసి, భూమి సస్యసహితంబగును. గోవులు పాలు అధికంబుగా ఇచ్చును. స్త్రీ పురుషులు అన్యోన్య ప్రేమగలవారై యుందురు.

### మంత్రి సూర్యుడు

సూర్యుడు మంత్రియైనందున, పాలకులు పరస్పర విరోధులగుదురు. ప్రజలు ధర్మపరులై దైవభక్తికి కారణభూతులగుదురు.

### సేనాధిపతి సూర్యుడు

సూర్యుడు సేనాధిపతియగుటవలన ధరణీశులకు పరస్పర యుద్ధము సంభవించును. మబ్బులు గాలిచే విచ్ఛిన్నమగుచుండును. యత్ర ధాన్యములు సమృద్ధిగాపండును.

### సస్యాధిపతి బుధుడు

బుధుడు సస్యాధిపతియగుటచే ప్రజలు భయభ్రాంతులగుదురు. మేఘములు వాయువుచే కొట్టబడి అల్పవృష్టికలిగి స్వల్ప సస్యములగును.

### అర్ఘాధిపతి సూర్యుడు

భాస్కరుడు అర్ఘాధిపతి యగుటవలన, పాలకులు పరస్పర వైరంబుచే క్రోధావేశపరులగుదురు. ధరలు తగ్గినను ప్రజలు ఆకలి బాధచే గాసిచెందుదురు.

### మేఘాధిపతి సూర్యుడు

రవి మేఘాధిపత్యము వహించుటవలన అత్యల్పవృష్టి వర్షములుకురిసి యత్రభూమి యత్రధాన్యములు ఫలించును. ప్రజలు భయకంపితులైయుందురు.

## సకాల సమత్వ వర్షము - సామాన్య మాగాణి పంటలు - సమృద్ధి మెట్టపంటలు - ఉత్పత్తి పెరిగినా ధరలు తగ్గవు - పశువృద్ధి - రాజకీయంగా కల్లోలస్థితి

### రసాధిపతి శుక్రుడు

శుక్రుడు రసాధిపతియైనందున క్షారవస్తువులు, కందమూలములు, రసవస్తువులు, సంపూర్ణఫలితంబై ధరలు కలిగియుండును.

### నీరసాధిపతి బుధుడు

బుధుడు నీరసాధిపతియైనందున రత్నములు, వివిధధాన్యములు సమృద్ధిగాయుండును.

### పశుపాలకుడు గోపాలుడు

గోపాలుడు పశ్వాధిపతి యగుటవలన పైర్లు బాగుగా పెరిగి పంటలు బాగుగా పండును. పశువులు పుష్టికలిగి అధిక క్షీరయుతములై ధరలు కలిగి సుఖవంతముగాయుండును.

### స్థాన సంరక్షకుడు యముడు

అశుభము.

### మేఘఫలం

మేఘము మేరువుకు ఊర్ధ్వదిగ్భాగమున పుట్టి అన్నిదిక్కులయందు అతిశయముగ వర్షించి పూర్వసస్యములు బాగుగాఫలించును.

### మేషసంక్రాంతి ఫలం

చైత్ర బహుళ దశమి ఆదివారం 13-4-58 తేదీరాత్రి గం. 9-42 నిమిషములకు రవి మేషరాశి ప్రవేశం. భావం: సువృష్టి, సస్యాభివృద్ధి, క్షేమము, సుభిక్షము.

### ఆర్ద్రాప్రవేశ ఫలం

ఆషాఢ శుద్ధ పంచమి ఆదివారం 22-6-58 తేదీ ఉదయం గం. 7-1 నిమిషమునకు మిథున లగ్నమున రవి ఆర్ద్రానక్షత్రమున ప్రవేశించును. తిథిఫలం: సుఖం. వారఫలం: పశుబాధ. నక్షత్రఫలం: స్వల్పవర్షం. యోగఫలం: సువృష్టి. కరణఫలం: సుభిక్షము. లగ్నఫలం: పశుహాని. కాలఫలం: సస్యనాశనం.

### మకరసంక్రాంతి ఫలం

పుష్యశుద్ధ పంచమి బుధవారం 14-1-1959 తేదీ మధ్యాహ్నం గం 12-32 నిముషములకు సూర్యుడు మకరరాశిప్రవేశం. భావం: అస్యపురుషస్య మందాకినీ నామధేయము: సంక్రాంతిపురుషునకు మూడుతలలు, రెండుముఖములు, మూడుకండ్లు, చేటచెవులు, పెద్ద కనుబొమ్మలు, పొడుగుముక్కు, ఏడు చేతులు, ఏడు ఆయుధములు, రెండు పాదములు, నల్లని వికృతాకారము కలిగి నూరు యోజనములెత్తు: పన్నెండు యోజనములు వాపు కలిగి పందివాహనమెక్కి ఉత్తర దిక్కున సంచరించును. మందాకినియని పేరు. ఫలం: మందాకిని పాలకులకు చెడ్డ. కుంకుమ స్నానం శుభం. పసుపువస్త్రధారణ యుద్ధం. కుంకుమ గంధధారణ స్త్రీలకు చెడ్డ. పగడ పుష్పాలంకార అశుభదాయం. వెండిభూషణ ధారణ ధర పెరుగును. రాగిపాత్రయందు భుజించుట లోహనాశనం. భక్ష్యభోజన ప్రజాక్షయం. మామిడిపండు తినుట ఆశుభం. కత్తిని ధరించుట శౌర్యయం. పీతవస్త్రశుభం. పందివాహనం పరిపాలకులకు పీడ. లక్ష్యముఖం వర్షమధికము. ఉత్తరదిక్కునకుపోవుట కర్షకులకు చెడ్డ. పక్షఫలం దుర్భిక్షం. తిథిఫలంభయం. వారఫలం సుభిక్షం. నక్షత్రఫలం కోపం. కాలఫలం విప్రులకుబాధ. లగ్నఫలం జగదానందం.

### వర్షము

విళంబి సంవత్సరమున జగల్లగ్నాత్ కుజ మకర జలరాశి చంద్రయుతమువలన జగత్తంతయు సస్యానుకూల వృష్టియుండును. వర్ష లగ్నేశ రవి మీనజలరాశి నీచ బుధ చంద్ర యుతమువలన కొన్ని ఖండములు అతివృష్టి వాయుపీడాద్యరిష్టములు సూచించును. భాగత్రయరీత్యా సముద్రముల 9 భాగలు, పర్వతముల 9 భాగలు, భూమియందు 2 భాగలు వర్షం యున్నందున పృథివియందు సర్వ సమత్వముగా వర్షించవచ్చును. చైత్ర వైశాఖం తొలకరివానలు ఆరంభం. జ్యేష్ఠాషాఢం కృషి కనుకూలవృష్టి. శ్రావణభాద్రపదం పైర్ల కనుకూల వృష్టి. ఆశ్వయుజ కార్తీకం సామాన్యవృష్టి. మార్గశిర్షమున శీతాతిశయము అల్పవృష్టి. 4 తూముల వర్షం 2 తూములగాలి కల్గును.

### పంటలు

మాగాణిభూమి వరిపంట సరసముగా పండును. మెట్టభూమియందు అన్నిధాన్యములు కొంచె మధికముగా పండవచ్చును. ఎర్రభూమియందు శనగలు కందులు మిరపకాయలు వేరుశనగ నర్జపైరులు బాగా ఫలించును. నల్లభూమి నల్లపైరులు సామాన్యముగా ఫలించును. చంద్ర గురు శనులకు ఆధిపత్యమే లేనందున తెల్లపైర్లు, కాయధాన్యం, కేసరి, నూగుపంటయు తక్కువగును. మొత్తమున సర్వ పంటలు సామాన్యాధిక్యతగా పండగలవు. పూర్వ సస్యసమృద్ధియై 7 వీసముల తక్కువగా ఫలించును.

### ధరలు

వస్త్రములు, వెండి, బంగారు లోహములు, నీరసవస్తువులు, ధాన్యములు ఉత్పత్తి అధికమైనను ధరలు తగ్గవు.

### అరిష్టములు

చోరరోగాగ్ని అతివృష్టి అనావృష్టి ఈతి బాధలు ఆరాజకీయ అంతఃకలహములు పరిపాలకుల భక్తిహీనులై పుత్పాతములుకలిగి ప్రజలు భయభ్రాంతులగుదురు.

### అధికమాస శ్రావణద్వయ ఉత్పాతము

శ్లో॥ దుర్భిక్షం శ్రావణేయుగ్మే నృపనాశః
ప్రజాక్షయః॥ అను శాస్త్రరీత్యా
భావము: దుర్భిక్షం, భూపాలకుల నాశనం, ప్రజాక్షయము.

### దేశారిష్టములు

గురురాశిత్రయ సంచార కృత వక్రత్వ దోషముల వలన దేశం పీడాకరములుగానే యుండును.

శ్రీ నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

### శుభములులేవు

జగల్లగ్నము షష్ఠస్థానమున రవి కేతుగ్రస్త వ్యయస్థానమున గురు రాహుగ్రస్త రవి గురులు దోషులై ఒకరినొకరు చూచుటవలన దేశమునకు శుభాతిశయములు లేవు.

### వాస్తుకర్తరీ

వైశాఖ బహుళ చవితి 7-5-58 తేదీ బుధవారం మొదలు జ్యేష్ఠ శుద్ధ దశమిలు 28-5-58 తేదీ బుధవారంవరకు వాస్తుకర్తరీ. యీదినములలో గృహారంభ గృహప్రవేశాదులు నూతన కట్టడములు కూపారంభము మొదలగు వాస్తుకర్మలు ప్రారంభించరాదు.

## మౌఢ్యములు

### శుక్రమౌఢ్యము

భాద్రపద బహుళ అష్టమి 6-10-58 తేది సోమవారం మొదలు మార్గశిర్ష శుద్ధ ఏకాదశి 21-12-58 తేది సోమవారం వరకు తూర్పుదిశ అస్తమయ శుక్రమౌఢ్యము. శుభకర్మలు వర్జ్యం.

### గురుమౌఢ్యము

ఆశ్వయుజ శుద్ధసప్తమి 19-10-58 తేదీ ఆదివారం మొదలు కార్తీక శుద్ధ అష్టమి 18-11-58 తేదీ మంగళవారం వరకు పడమట దిశ అస్తమయ గురుమౌఢ్యం. శుభకర్మలు వర్జ్యం.

## గ్రహణములు

### సూర్యగ్రహణము

చైత్ర బహుళ అమావాస్య శనివారం 19-4-58 తేదీ కేతువాచ్ఛాదిత త్రిపాదగ్రాస సూర్యగ్రహణము, కృష్ణవర్ణం నైరుతి దిశ స్పర్శ ఆగ్నేయదిశ మోక్షము. ఉదయం గం. 6-53 నిమిషములకు గ్రహణం పట్టును, గం. 8-31 నిమిషములకు విడుచును.

### చంద్రగ్రహణము

ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ మంగళవారము 24-3-1959 తేదీ రాహువాచ్ఛాదిత చంద్రగ్రహణం. ధూమ్రవర్ణం ఈశాన్యదిశ స్పర్శ. వాయువ్యదిశ మోక్షం. అర్ధగ్రాసం. రాత్రి గం. 12-25 నిమిషములకు గ్రహణంపట్టును. గం. 2-51 నిమిషములకు విడుచును.

### పుష్కరప్రవేశం

అధిక శ్రావణ శుద్ధ ఏకాదశి 26-7-58 తేదీ శనివారం కావేరీనదీ పుష్కర ప్రవేశం.

స్వస్తి సర్వేషాం సన్మంగళానిసంతు ।
సర్వేజనా స్సుఖినోభవంతు ।
దేశపాలకానాం దిగ్విజయ ప్రాప్తిరస్తు ॥



# కంచే చేను మేస్తున్నదే!

"ఒకటి రెండు లకలకు ఎన్నడూ మించని ఐచ్ఛిక సైనిక బృందంతో నైతిక సామ్రాట్టైన గాంధీ మహాత్ముడు, ఒక్క సంవత్సరంలో సంపాదింప గల్గిన ప్రజాబలాన్ని; పది సంవత్సరాలు దొర్లినప్పటికీ, ఆల్మోరా మొదలు కన్యాకుమారి వరకు ఏకచ్ఛత్రముగనేలుచు, ఖండాంతరాలలోగూడా పేరు బడ్డ శేముషీవంతులైన మంత్రులు, మంత్రిసములు, ఉపమంత్రులు వున్నప్పటికీ నేటి కాంగ్రెస్ సంపాదించలేక పోవడానికి" కారణాలను పదవి రేసులో వెనుకబడిపోయిన పాత కాంగ్రెసువాది రాఘవయ్యగారు ఈ వ్యాసంలో కారణాలను వెతుకుతున్నారు. ఈ పరిశీలనలో రచయిత ఆవేశాన్ని, ముద్రే కాన్ని ప్రదర్శిస్తూ, పేరుబెట్టకుండా వ్యక్తులపై పరోక్షపువిమర్శలను విసరారు. వారి అభిప్రాయాలను యధాతథంగా పాఠకులముందు వుంచుతున్నాము.

—సం. జ. రై.

— శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య —

## ఆటుగాపోటుగా ఉండకపోవు

ఉత్తుంగ తరంగ డోలికలమయ్యాలలూగే కడలికి కూడ ఆటూ, పోటూ అంటూ వున్నాయి. హిమవత్పర్వతమునుండి చిందులు త్రొక్కుతూ సముద్రదేశానికి పరుగిడే భూమిని చీల్చుకొని అగాధముగ ప్రవహించు మందాకినికూడ పొంగు కుంగులేకపోలేదు. అట్లే ఆదర్శపు చుక్కాని నందుకోడానికి మానవుడు చేసే మహాసంకల్పాలు ఒకే ఉన్నత స్థాయిలో ఎల్లప్పుడు నడువజాలవు. అంతమాత్రాన మోడు మ్రాకులను సహితము చిగురుపెట్టించగల్గిన గాంధీమహాత్ముని మూలసూత్రాలను కాంగ్రెసు నడమంత్రపు నాయకులు కుంకుడు చెట్టుతోకూడ పోల్చించ ప్రయత్నించుట శేలవిడిచి సాముచేయుటే అవుతుంది. స్వరాజ్యాన్ని సంపాదించడానికి పనికివచ్చిన సాధనాలు నిలుపుకోడానికి అక్కరకు రాకపోతాయా?

## నాశనమైపోతున్న నైతికబలం

ఏ మహత్తరమైన ఉద్యమంలోనైనా అంగ అర్థబలాలకన్న నైతిక పునాదికే బిగువు హెచ్చు. ఈ మెలకువతోనే ఎన్నోరెట్లు చిన్నదైన శివాజీ పటాలాలు "శేల యీగనివట్లు నిండిపోయుంటే మొగలాయి సేనలను తిరుమగల్గుతుండింది. ఒక్క కోటిరూపాయలతోను ఒకటి రెండులక్షలకు ఎన్నడూమించని నిస్సహాయులైన నిరుపేద ఐచ్ఛిక సైనిక బృందంతోను నైతిక సామ్రాట్టైన గాంధీమహాత్ముడు ఒక్క సంవత్సరంలో సంపాదింప గల్గిన ప్రజాబలాన్ని, పది సంవత్సరాలు దొర్లినప్పటికీ, పదుకోట్లను వ్యయపరచినప్పటికీ ఆల్మోరా మొదలు కన్యాకుమారి వరకు ఏకచ్ఛత్రముగ నేలుచు కోట్లకొలది శేతి నాయకత్వమైన సిబ్బందినిగల్గి పత్రింవార్తిని యిచ్చి యియ్యక మునుపే ప్రవాహంగా బరుగెత్తుచుండు పరాయిదేశ పదవులు గల్గి ఖండాంతరాలలోకూడ పేరు బడ్డ శేముషీవంతులైన మంత్రులు, మంత్రిసములు, ఉపమంత్రులుగల్గి అత్యున్నతోద్యోగులు, పత్రికలు, సలహాదార్లు లెక్కకుమించి ఉన్నప్పటికీ నేటి కాంగ్రెసు సంపాదింపలేకపోయినందుకు నిజమైన కారణాలను వెతుక్కోకుండా ఎవ్వాళ్లుండగలము?

## హస్తిమశకాంతరం

పూర్వపు స్థితికిని, ప్రస్తుతస్థితికిని హస్తిమశకాంతరం ఉన్నదని అధికార అంధులమైన మనం కనుక్కోలేక పోయినను పతీవులై యున్న వినోబావంటి గాంధేయుల దూరదృష్టి పలవాలు మనలను అప్రమత్తులుగా చేయకపోవు. చెవులున్నను వినక, కండ్లున్నను చూడక, మెదడున్నను యోచించక ప్రవాహపీడితులవలె కాలవాహినిలో కొట్టుకొని పోవడం ముసలంపుట్టిన యాదవులాన్ని స్మృతికు తెస్తుంది.

## కాంగ్రెసు నిచ్చెనలు; కబంధుల కోలాహలాలు

మనమాటలు వినలేదని ప్రజలను నిందించే ముందు మనం మననాయకులమాటలు విన్నామాయని తర్కించుకోవడం అత్యవసరం. అలుపోలులేని చేతికాలి ప్రేలిముద్రల పత్యత్వాలు నిరంతర విదేశవస్త్ర ప్రతులైన మండల కాంగ్రెసు కార్యకర్తలు, పార్టీశాసన సభ్యులు, పార్లమెంటు మెంబర్లు, మద్యనిషేధాన్ని బోధించిన నోటితోనే నిషేధాన్ని నిషేధించమని బోధించి సత్యాగ్రహాలు చేసిన మంత్రులు, కంట్రాక్టుదారులచే ముమ్మనుండే కాంగ్రెసుసంఘాలు, విలసిల్లేంతవరకు కాంగ్రెసుకు ఆపేరు ఎట్లు సార్థకమౌతుంది? ఆలోచించో యోచించకనో భారత భాగ్యవిధాతలైన జాతిపితలు కాంగ్రెసు నడవడికను గురించి గీచినగిరిని దాటడం సులభమే కాని పూలు, పత్రి, గంధార్చన, పులకాపుకేని నల్లరాళ్లకు సాలిగ్రామాలనేపేరు ఎందుకు నిలుస్తుంది? ఓట్లు, ఎన్నికలు, మంత్రుల పర్యటనలు, మోటారుకార్లు, దారిదోపిడి కంట్రాక్టరులు కట్టించి యిచ్చిన గాంధి భవనాలు, డిన్నరులు, భరతనాట్యాలు, తిరుపతి యాత్రలు కాంగ్రెసు సంకల్పాలను రాములవారి వారధి ఉడుత మాత్రమైనా ముందుకు తీసుకోగలవని నమ్మే ధాందములు ఎప్పుడైనా ఉండి ఉంటే వారు 1951 లో జరిగిన ఎన్నికలలో కొట్టుకొని పోయినారు. ఇప్పటి కాంగ్రెసు పరమపద సోపానపటంలోవుండే నూరు నిచ్చెనలలో ఒకటి నిన్న మొన్న దింపివేయబడిన మాజీ ముఖ్యమంత్రులు (దేశమంతటా) కోజాతూ రొప్పుతూ జారిపోతుండే పరివారానికి ధైర్యం చెప్పుకుంటూ, పాత్రత పచ్చిక బయళ్లను పూలదండలను నెమరుకు తెచ్చుకుంటూ రోజురోజుకూ దూరమవుతుండే భూతల స్వర్గశిఖరాగ్రాలనుచూచి నిట్టూర్పును విడుచుకుంటూ పాత్రిక పోతుండేది. కొనమెట్టుకెక్కగానే ఇక పరవాలేదనుకుంటూ, అలుపు తీర్చుకుంటూ, నలుప్రక్కల సగర్వంగాపారజూచుకుంటూ, కుమార పహితమైన పలయమారుతాలకు పులకరిస్తూ మధ్య మధ్య పదవుల కొరకు, పారితోషికములకొరకు, ఆత్మీయుల ఉద్యోగములకొరకు, కంట్రాక్టులకొరకు యమదూతల నమర్థించుచుండినట్లు దిగువనుండి ఆక్రందనాలు చేసే వృజనాన్ని వరములతోను వివరములతోను పంతృప్తిపరుస్తూ, పదవి కబంధుల వేదిరింపులకు భయపడుతూ దినగండాలను లెక్కించుకుంటూవుండే వారికి, మూడవ నిచ్చెన కనపడిన వారినందరిని కాళ్లతో ఎక్కించుకుంటూ పుట్టి క్రొత్తవారినికూడ ఏమో తెలిసినట్లు పరామర్శచేస్తూ తెల్లచొక్కాలవారి కందరికి సలాములు, నమస్తేలు చేస్తూ రాత్రుల్లో రాజుల్లో సంపాదించిన దర్శ్యాన్ని రాత్రుపాలుచేస్తూపోయ్యే క్రొత్త పెండ్లికొడుకులది. ఈ రాజ్య భాగవతాన్ని ఆదనిజూరు, పట్టణము, రాష్ట్రము హిందూదేశంలో లేవు. ఈ సుడిగుండంలోపడి రంకుల రాటంలో తిరిగినట్లు తిరుగని కాంగ్రెసు నాయకుడే వుండడు. కాంగ్రెసుకు బట్టిన ఈ కథగండ్లను చూచి కంటతడిపెట్టని దేశభక్తులు అరుదు.

## క్రొత్త కులం

యూగోస్లావియా మాజీ కమ్యూనిస్టు ఉప ముఖ్యమంత్రి జిలాస్, వ్రాసి రహస్యంగా ప్రకటించి యావజ్జీవ కారాగృహ వాసానికి గురియైన గ్రంథంలో వ్రాసినవిధంగా వర్గభేదాలను వదలగొట్టుతామని ప్రగల్భాలు పలికిన కమ్యూనిస్టులు క్రొత్త కులాన్ని ఒకదానిని లేవదీశారని అన్న కమ్యూనిస్టు దేశాలపార్టీ చరిత్ర రుజువు పరుస్తున్నది. ఈ వర్గంలోని వారంతా ప్రత్యేక లాభాలకు, సౌఖ్యాలకు, అధికారాలకు, మినహాయింపులకు హక్కును సంపాదించుకున్న పార్టీసభ్యులే. వీరి నెదిరించిన వారు మనజాలరు. వీరిని అనుసరించనివారికి లేదుదిక్కు. వీరు తలుచుకుంటే పంది నంది అవుతుంది; పంది నందిఅవుతుంది. వీరి మాటలే స్థానికాధికారులు, గ్రామ పంచాయితీలు, శాసనసభలు, పార్లమెంటు ఆమోదించ వలసియుంటుంది. వీరితో పోటీ పడ్డ వారు పోయిచేరేది ఆలాబిలాలేని కాశ్యర నిర్బంధ నివాసాల కవిరపష్టన స్త్రీరియా యియుకదొరుడారులే. కాంగ్రెసు యిట్టి స్థితికి యింకా రాలేదు. కాంగ్రెసు పేరును మలినపరచి తమసూటిని చక్క బెట్టుకొనదలచిన ధనికవర్గపువారు మహాత్ముని మరణానంతరం చేసిన చాటుమరుగు ప్రయత్నాలు నేడు ప్రస్ఫుటించి ఫలితాలనందిస్తున్నవి. ముఖ్యముగా భూమి పరిమితులను కాంగ్రెసు నిర్ణయించుకున్నదని విన్నప్పటినుండి కాంగ్రెసు సర్కారుకు వీరి రాకట పోకట హెచ్చింది. వారి పిడికిటిలోలేని కాంగ్రెసు సంఘమే లేదు. వారుకోనని కాంగ్రెసు కార్యకర్తయే కనుపడడు. అంతెందుకు చెప్పవలెనా? ఆ పెండ్లిలకు అయినవారు లక్షలుండే రైతులు, పార్లమెంటుకు పనిలక్షలమైని ఆసాములు వుండితీరవలెనని వ్రాతలోలేని చట్టాలకు కాంగ్రెసు ఆమోదిత నిబంధనావళిలో వ్రాసిపెట్టుకొన్న యీ రోజుల్లో పేదలకు, ప్రజానురంజకులకు తావులేకపోయింది. ఏ నాయకుడు ఎన్నిసార్లు అందరికివర్తించే చట్టాలను తెచ్చి తెచ్చినను లేనట్టే! అంత ఘరానా ఆసాములని అనుకోనే కాంగ్రెసు నాయకులున్నంతవరకు ఈ క్రొత్తకులంవల్ల కలిగే ఉపద్రవం కాంగ్రెసుకూడ తప్పదు. అగ్రనాయకులకు మామూలుజనానికి మధ్య చీనాగోడలవలె నిలువబడ్డ ఈ క్రొత్త వర్గాన్ని దాటుకొని పోవుటకు నాయకులకు ప్రజలకు అసాధ్యమవుతున్నంతవరకు కాంగ్రెసు పోగొట్టుకున్న ప్రజా సంబంధాలు మరల చిగురించవు. ఈ అత్యంత రాన్ని తొలగదోసుకోగలశక్తి కాంగ్రెసు సంఘాలకున్నదా లేదాయన్న ప్రశ్నపైననే భావిభారతము యొక్క అదృష్టరేఖ ఆధారపడగలదు.

—తరువ 14.వ పేజీలో

ప్రతి ఉగాదికి

మా ప్రత్యేకతను గమనించండి!



మా అభిమానులకు మీకందరకు నూతన వత్సర సందర్భమున అభివందనము లర్పించుచున్నాము

★

రాయవరపు శంకరయ్యా అండ్ సన్సు

( EXPERTS IN SILKS )

ట్రంకురోడ్డు Tel : 198. నెల్లూరు

# పదకవితాపితామహుడు

**శ్రీ తిరుమల రామచంద్ర**

మానవుడు పుట్టుకతోనే పశువుగా పాసి, తను భావించుకొన్న భగవంతునికి తన మనసుకం టిన రూపాలు కల్పించుకొని ఆరాధించాడు. తన కట్టెదుట కానవచ్చే కమనీయ సృష్టిని గాంచి తన్మయుడయ్యాడు; అనిర్వచనీయ వివిధ రూపాలు తీర్చుకొని సేవలొళ్ళ పొగిడాడు. దీనితో సాహిత్యం, సంఘం, మతం రూపొం దాయి.

సంఘ వ్యవస్థాపనీకరణకు, మతప్రచారానికి సాహిత్యం ప్రధాన సాధనమైంది. క్రమ ముగా ఉపనిషత్తులు, కల్పసూత్రాలు, గృహ్య సూత్రాలు, ధర్మశాస్త్రాలు వెలసినవి. కొన్ని కట్టుబాట్లకు అలవాటుపడిన సంఘం పరిస్థి తులు మారినకొలదీ పతనోన్ముఖం కాసాగింది. స్వార్థపరుల సాహిత్యాన్నికూడా వితిరి యుంగా సంక్రమించిన అస్తిపరే ఆక్రమించు కున్నారు. దీనితో సామాన్య ప్రజలో సంచల నం, సాహిత్యంలో సంక్షోభం పుట్టినవి. సం ఘానికి వెలిగా ఉన్న కొందరు పండితులు ఎంత కాదన్నా సంక్షోభంతో సాకారమైన నూతన సాహిత్యం ముందుకు సాగిపోయింది. ప్రజలు దీనిని తమదిగా చేసుకొన్నారు. 10, 11, 12, 13, 14 శతాబ్దాలు భారతచరిత్రను, భారత సాహిత్యచరిత్రను పరిశీలిస్తే ఈ సత్యాలు గోచ రిస్తాయి.

తథాగతునితో వర్ణాశ్రమ ధర్మాలపై ప్రారంభమైన తిరుగుబాటు ఇష్వాకు, గుప్త రాజులవల్ల, శంకరాచార్యుని ప్రయత్నంవల్ల కొంత అణగలిగినా, అటుతరువాత తిరిగి భక్తి యుగంలో కట్టలు తెంచుకొని ఉరకలు వేసిన దనవచ్చు. 10వ శతాబ్దినుండి ఇంచుమించు భారతదేశమంతటా, అన్నిటా విప్లవం చెలరే గింది. బౌద్ధ మతచ్ఛాయలు నేటికీ మాసిపోని భారతదేశంలో, ముఖ్యంగా దక్షిణాపథంలో శంకరుని వాదంకూడ ఈ విప్లవానికి లొంగక తప్పలేదు. శంకరుని అద్వైతవాదం జ్ఞాన మూలకం, ప్రజాసామాన్యానికి అందుబాటు లోలేనిది. సోహం భావన సామాన్య బుద్ధు లకు అందేదా? అయినప్పుడు ప్రజానీకం దాసో హం భావనతో భక్తివైపు అడుగులు సాచడం సహజమే. కనుక శ్రీ బసవేశ్వరుని, శ్రీ రామా నుజాచార్యుని, అవతారంతో యావద్భారత దేశంలోను సాంఘిక విప్లవం బయలుదేరిం దనవచ్చు. శ్రీ మహాయాన బౌద్ధంతో పరంజ్యో పాసన, భక్తి నాటుకున్న ఆంధ్రుల హృద యాలలో భక్తిప్రధానమైన వీరశైవ వైష్ణవ మతాలు నెలకొనడం అంతకన్న సహజం.

దీనికితోడు ఉత్తరాన వృథ్వీరాజు పత నంతో, దక్షిణాన ఓరుగల్లు ఒరిగిపోవడంతో భారతదేశపు గర్వమంతా కుత్తునియలైపో యింది.

విదేశలకు లొంగిపోవడం, వారికరణు వేడ డం సంభవించినందునసే దానిచ్ఛాయలు మతంలోను ప్రతిబింబించు ప్రపత్తి శరన్యాస సిద్ధాంతాలు పుట్టుకొచ్చాయేమో! ఇతరులతో అవమానపడి భగవంతునిశరణు వేడడం అప్పటి వారికి నచ్చింది. ఇతర దేశాలవారూ, ఇతర మతాలవారూ మన దేశాన్ని ఆక్రమించుకొన డంతో వర్ణాశ్రమ ధర్మాలకు అలవడ్డ సం ఘంకూడా మరింత సడలింది. అన్నివర్గాలవారు ఒక్కటేనన్న భావం బౌద్ధయుగంలోకన్నా హెచ్చుగా ప్రబలింది. రాజకీయ పరిస్థితి ఎలావున్నా, భక్తి సిద్ధాంతం సంఘంలోను, సాహిత్యంలోను కలిగించిన మార్పుమాత్రం అనిదంపూర్వమైనది.

ప్రాకృత, అపభ్రంశ సాహిత్యాల అభి వృద్ధి ఆగిపోగానే దేశమంతటా ఒకేమారు దేశిసాహిత్యం చిగిర్చిందనవచ్చు. దీనికి ఒకటి రెండు అపవాదాలు వుంటే వుండనీండి! 11, 12, 13, 14 శతాబ్దాల కాలాన్ని దేశికవితా యుగమన్నా అనవచ్చు. అప్పటికే దేశం నాలుగంచులా భక్తి భావం వ్యాపించింది. ప్రజాసామాన్యాన్ని తమమతంవైపు తిప్పుకొన డంకోసం మతాచార్యులు అతిగహనమైన వేదాంతరహస్యాలను సామాన్యభావలో వివ రించడానికి పూనుకొన్నారు. ఈ పూనిక పర్యవసానంగా, దేశికవితారీతులు ప్రచారం లోకి వచ్చినవి. హిందీలో దోహాచప్పయ్ మున్నగునవి, కన్నడంలో షట్పది, రగడ మున్నగునవి; తెలుగులో ద్విపద, మంజరి, జాజర, చందమామలు, కోయిల, చిలుక, తుమ్మెదపదాలు, లాలి, నువ్వి, గొబ్బి, ఉయ్యాల, లాల, జోల, జోజో, చందమామ గుటకలు, తందనాలు, రాగుబళ్ళాలు, సావ ముఖాలు, నివాళిపదాలు, వాలేసుకదాలు, వెన్నెలపదాలు — ఒకటేమిటి దేశికవితా కమలం వేయి రేకులుగా వికసించింది. భక్తికి సంగీతానికి అవినాభావం గనుక పదసాహి త్యం పరవళ్లుతొక్కింది. ఉత్తరభారతంలో కబీరు, సూరదాసు, గుజరాత్‌లో నరసింహ దాస్, బీహార్‌లో విద్యాపతి, కన్నడంలో పురందరదాస్ వంటి మహాత్ములు ఉద్భ వించారు. తమిళదేశంలో అంతకుముందే శైవ వైష్ణవ దేశికవిత విస్తరించివుంది. యావద్భా రతంలోను వున్న పరిస్థితికి అనుగుణంగానే ఆంధ్రదేశంలోను, పదకవిత అన్నమాచార్యుని అవతారంతో అపారపారావారంగా పొంగులువారింది.

అన్నమాచార్యుడు 15వ శతాబ్ది ప్రారంభ ములో 1424లో కడపమండలంలోని తాళ్ళ పాకలో జన్మించినాడు; సహస్రమాసజీవియై 1503లో తిరుపతిలో పరమపదించినాడు. ఈయన కాలానికిముందే ప్రబంధయుగానికి పునాదులు పడ్డవి. తిక్కనవిరాటపర్వం, నాచనసోముని ఉత్తరహరివంశం, శ్రీనాథుని రచనలు ఈయనకుముందే. ప్రజాసామాన్య సముద్ధరణే ఈయన ఆప్సితం కనుక ప్రబంధ రచనకు, ప్రభువుల మన్ననలకు ఆశపడలేదు. పదాలతో — కీర్తనలతో దివ్య వేదాంతరహ స్యాలను గానంచేస్తూ రామానుజసిద్ధాంతాన్ని ప్రచారం చేశాడు; వెరాగ్య వైరాగ్య శృంగార రీతులతో ముప్పయి వేల సంకీర్తనములను ఏడు కొండలవానికి వినిపించి, అతనికి కళ్యాణోత్స వాలు మున్నగునవి చేయించి మామగారై యాడు. ఆకీర్తనలను రాగిరేకులపై చెక్కించి, తిరుమలలో శ్రీ వెంకటేశ్వర సన్నిధిని ఒక భండాగారంకూడ ఏర్పాటుచేశాడు. దానికి సంకీర్తన భండాగారం, అన్నమాచార్యుల అర

—తరువాత 13.వ పేజీలో

# సుందరయ్య సూక్తి

******* శ్రీ సోమారెడ్డి సుందరరామరెడ్డి *******

అమ్మమాటవిన్న అలికికోపంబు
అలిమాట విన్ల తల్లి కాగ్రహంబు
ఇరువురొద్దికైన ఇల్లు స్వర్గంబౌను
సుందరయ్య సూక్తి సూనృతంబు.

అమ్మపోరుపగలు అలితగవు రాత్రి
ఇరుగుపొరుగు జగడ మింటిమీద
నరుడికింతకంటె నరకంబు వేరేది?
సుందరయ్య సూక్తి సూనృతంబు.

ముద్దులాలుకతోని ముసిరంబుగురిపించి
పిల్లవాని బెంచు తల్లిఱేవ
వానిపెండ్లి పిదప పగయాను—పగయాను
సుందరయ్య సూక్తి సూనృతంబు.

అంత రవ్వరేగ అత్త కోడళ్ళకు
ఆజ్యమిడును మధ్య ఆడపడుచు
అగ్గిబడ్డవాని నార్పుట కష్టంబు
సుందరయ్య సూక్తి సూనృతంబు.

చిన్నవాడు కొడుకు చేసెడు తప్పులు
చిలిపితనమటంచు ముద్దుసేయు తల్లి
కోడలిల్లుచేర కొడుకు నిందార్హుడౌ
సుందరయ్య సూక్తి సూనృతంబు.

మడుపు నలగనట్టి యుడుపులుధరియించి
అరుగు మెచటకైన అచట నీరు
పనులు వేగజరుగు పదుగురు నీవార
సుందరయ్య సూక్తి సూనృతంబు.

రాజకీయమందు రాణించవలెనన్న
నిజము—నీతివిడచి నిలువవలయు
పాడుగుంటమునుగ పట్టువస్త్రములేల?
సుందరయ్య సూక్తి సూనృతంబు.

ఆడితప్పలేక అల హరిశ్చంద్రుండు
కాంతనమ్మె వల్లకాడుగాచె
చెప్పి తప్పలేదు సింహాసనంబబ్బు
సుందరయ్య సూక్తి సూనృతంబు.

నిజము పల్కువాడు నిష్ఠదరిద్రుండు
వలికిబొంకువాడు భాగ్యశాలి
నేటి నాగరికుల నీతిసూత్రంబిద్ది
సుందరయ్య సూక్తి సూనృతంబు.

గాంధిటోపిపెట్టి ఖద్దరు ధరియింప
ప్రతియొకండు దేశభక్తుడగునె?
గోవుతోలుగప్ప గోవౌనె వ్యాఘ్రంబు?
సుందరయ్య సూక్తి సూనృతంబు.

ఒరుల తప్పవెత్తి నిరతమ్ము లాపించు
పెద్దమనిషి; తల్లిపేర వలిపి
ఆమెపేరినున్న అస్తి కాజేయును
సుందరయ్య సూక్తి సూనృతంబు.

రచ్చబండమీద రండు తప్పని గట్టి
తీర్పుచెప్పి పెద్ద తెల్లవారి
వేశ్యయింటినుండి వెడలివచ్చుచుండు
సుందరయ్యసూక్తి సూనృతంబు.


ఇల్లులేక పరులయింట కాపురమున్న
కష్టమెట్టిదొ గాడు నష్టమెంతో
అంతొయింతొ గుడిసె స్వంతమైనదేహాయి
సుందరయ్య సూక్తి సూనృతంబు.

అప్పుచేసి భోజ్య మనుభవించునతండు
బాధపడును పిదప ఖేదపడును
కాసులుచుపులేక గంజిత్రాగుటమేలు
సుందరయ్య సూక్తి సూనృతంబు.

అప్పుదెచ్చి యిల్లు ఆడంబరముగాను
కట్టుకొన్న ముప్పు బట్టుకొనును
మోయలేనిబండ మాపునబడ్డట్లు
సుందరయ్య సూక్తి సూనృతంబు.

పేదవారిబ్రతుకు పీల్చి పిప్పినిచేయు
పెద్దమనిషి; నిద్ర పేరువాచ
పత్రికలను పేరుబడుటకై జేలిచ్చు
సుందరయ్య సూక్తి సూనృతంబు.


## దొంగతనము - అగ్నిప్రమాదములనుండి



మీ అమూల్యమైన ఆభర ణములు, కాగితములు మున్నగునవి కాపాడు కొనుటకు 30 సంవత్స రముల నుండి ఆంధ్ర దేశమునందు ప్రఖ్యాతి గాంచిన

'లల్లారాం'

యినుపపెట్టెలు ఉత్తమ మైన సాధనము.

*

సందర్శించండి:-

## లల్లూరాం అండ్ కో.,

హెడ్డాఫీసు: 9/236, వెలగలేటివారివీధి, విజయవాడ-1.

బ్రాంచి: 2/156, బ్రాడ్ వే మద్రాసు-1.

నెల్లూరులో యేజంట్లు కావాలి.

# జాంగలికః కవిః మయూరః

[ కొలంబియా విశ్వవిద్యాలయము వారి ప్రచురణలలో మయూరుని శ్లోకముల జార్జి పైన్‌క్వేకర్‌బోస్ ఆంగ్లీకరించిన గ్రంథము ఈ వ్యాసమునకు పునాది. ]

శ్రీ యన్. యస్. కృష్ణమూర్తి
ఎం. ఏ., బి. యల్.

## I

### జాంగలికో మయూరః

మయూర బాణులు శ్రీహర్షుని కొలువు కూటమి యందున్న జంటకవులు. సూర్యశతక మొకర్రు, చండీశతకము మరొకర్రు వ్రాసి, వారి వారి భక్తి మాహాత్మ్యముల చాటికొనిరి. వీరికాలము 600–650 A.D. యని పరిశోధకులు నిర్ణయించినారు.

తాను రచించిన 'హర్ష చరిత్రము' న బాణుడు "జాంగలికోమయూరకః" అని చెప్పియున్నాడు. భుజంగవిషమును దగ్ధము చేయ గల్గిన మయూరుడను విషవైద్యుడు తన బాల్యస్నేహితుడై యుండినట్లు బాణుడు వెల్లడించెను. ఇంతియగాక 10వ శతాబ్ది నాటి రాజశేఖరకవి:—

దర్పం కవిభుజంగానాం గతాశ్రవణ
గోచరమ్।
విష విద్యేవ మాయూరీ మాయూరీవాక్
నికృన్తతి॥

(తా॥ మయూరకవి వాణి విన్న కవుల దర్పమడంగును. ఎట్లనగా మయూర విషవిద్యచే పాముల క్రొవ్వి అడంగినట్లు)

1654. A.D న, సూర్యశతకమునకు "భావబోధిని" వ్యాఖ్యానము రచించిన మధుసూదనుడు తన గ్రంథమున, రత్నావళీ కర్తయగు శ్రీ హర్షచక్రవర్తి ఆస్థానమున మహాకవిద్వయమగు బాణమయూరులున్నట్లును బాణుడు కాదంబరి గ్రంథకర్త యనియు, అతని మామయగు మయూరుడు సూర్యశతక కర్తయనియు, వీరిద్దరకు విద్యాస్పర్ధలున్నట్లును చెప్పెను. రాజు మయూరుని కవిత్వ ప్రతిభను, అతడు చాటువుగ పల్కిన శ్లోకముల విని, మయూరుని రావించి, సత్కరించి తన కొలువున స్థాపించినట్లు తెలియుచున్నది. దీనికి కారణము మయూరుడు వారణాసి పురమున కవులసభలో "ముండమండన" (కవుని పేరు) మను శీర్షకముపై కవిత్వము చెప్పి జోహారులు బడసినట్లును, పిదపరి శ్రీహర్షుని మన్ననల పొందినట్లును తెలియుచున్నది.

1000 A. D. నాటి పద్మగుప్తకవి తన నవసాహసాంకచరిత మందు బాణమయూరులు ఒకే రాజు దర్బారున నుండిరనియు, ఈ కవులు వైరులుగనే నిలసిల్లినట్లు వ్రాసినాడు. ఇందులకు కారణము శ్రీ హర్షదేవుడనియు చెప్పెను.

సచిత్ర వర్ణవిచ్ఛిత్తి హారిణో రవనీశ్వరః।
శ్రీహర్ష ఇవ సంఘట్టం చక్రే
బాణమయూరయోః॥

(నవసాహసాంకుడు (సింధురాజు — పద్మగుప్తుని రచనయందలి కథానేత) నెమళ్ళ వేటాడవోయి వానిపై చిత్రవర్ణాక్షర ముద్రలున్న బాణములవేసి తన ప్రియురాలగు శశిప్రభకు వినోద విభ్రమముల చేకూర్చెను; ఎట్లనగా శ్రీహర్షుడు బాణమయూర కవుల కవిత్వ ప్రతిభలను స్పర్ధకలిగించినట్లు—మయూరము, నెమలి అనగా మయూరకవి., బాణము—బాణకవి. నెమలిపై విసరిన బాణపరంపరపై వర్ణరచనము కలదు.)

శంకరవిజయ మను భగవత్పాదుల శిష్యులు సాయణాచార్యుల సోదరులైన మాధవులు, అనంతానందగిరి వ్రాసిరి. శ్రీ జగద్గురువులు అవంతిపురమున నిజభాష్య శ్రవణోత్సుకులను, ప్రసిద్ధులగు బాణమయూరదండి ముఖ్యుల దుర్మతాభిమానముల శిథిలీకృత మొనర్చినట్లు ఈ క్రింది శ్లోకము చాటుచున్నది. మాధవుల కాలము 14వ శతాబ్ది.

"సకథాభిరవంతిషు ప్రసిద్ధాన్
విబుధాన్ బాణమయూరదండి ముఖ్యాన్
శిథిలీకృత దుర్మతాభిమానాన్
నిజభాష్య శ్రవణోత్సుకాంశ్చకార"

## II

### జైనగ్రంథస్థమగు కథనము

జైన గ్రంథములందు బాణ మయూరుల ప్రతిభా తేజస్సులు మహోజ్జ్వలముగ వర్ణింపబడియున్నవి. దీనికి కారణము, జైనులు తమ 20, లేక 23 వ గురుపరంపరలోని మానతుంగుని ప్రాశస్త్య ముత్కర్షింప ప్రయత్నించి మన జంటకవుల శీల వర్ణనములను బలహీనము చేసిరి.

జైన కవులగు ప్రభాచంద్ర ప్రద్యుమ్న సూరులు శ్రీ ప్రభావ చరిత్ర మను వ్రాసిరి. అందు, వారి గురువు మానతుంగుడు బాణమయూరుల సమకాలికుడని వ్రాసిరి. ఈ జైన జంట కవులు 1250 A. D. కి చెందినవారు. జైనగురువగు మానతుంగుడు భక్తామరస్తోత్రమని 42, లేక 44 శ్లోకముల రచించెను. ఈ స్తోత్రమునకు ఆనామికమగు నొక వ్యాఖ్యానమున్నది. అందు ప్రాకృత భాషా మెరతో కూడియున్నది.

"పురాఽమరావతీ జయిన్యాం శ్రీ ఉజ్జయిన్యాం పురి వృద్ధ భోజరాజ భూపోఽభీత।
శాస్త్రపూర్ణో మయూరో నామ పండితః
ప్రతివసతిస్మ, తజ్జామాతా బాణః సోఽపి
విచక్షణః ద్వయోరన్యోఽన్యం మత్సరః,
ఉక్తం—న సహన్తి ఇక్కమిక్కం,
నవిణా చిట్ఠన్తి ఇక్కమిక్కేణ. రాసహవసహ
తురంగా జూయారి పండియాడంభా॥

అన్యేద్యుర్వివదమానౌ నృపేణోక్తౌ। భో పండితౌ యువాం కాశ్మీరాన్ గచ్ఛతం
తత్ర భారతీయం పండితం అధికం మన్యతే స ఏవో ఉత్కృష్టః॥"

తా॥ అమరావతి సమానమగు ఉజ్జయిని యందు శాస్త్రజ్ఞుడైన మయూరుడను పండితుల పెద్దయుండెను. అతనిని వృద్ధ భోజరాజు సమ్మానించుచుండెను. ఆ మయూరుని జామాత బాణుడు. బాణుడతి మేధావంతుడు. రాసభములు, వృషభములు, అశ్వములు, జూదరులు, పండితులు పరస్పరవైరులు, కాని తమ తోడివారులేనిదే జీవింపలేరు — అట్లే బాణమయూరు లొకనాడు వాగ్వాదము చేసికొనుట ప్రభువుగాంచి "ఓ పండితులారా, మీరు కాశ్మీరమునకు పోయిరండు, అచ్చట భారతీదేవియున్నది. ఆ శారద ఎవ్వరిని మెచ్చుకొనునో, వారే అగ్రగణ్యులు" అని చెప్పెను.")

సరస్వతీదేవి ప్రసాదము బడయు ఈ యుగళకవులు మరునాడే కాశ్మీరమునకు బయలుదేరిరి. కాశ్మీరదేశ ప్రాంగణము చేర్చుకొని వారికి బహువుల మోసికొనినవచ్చి అయినవంటవల నృపతుల బృందమెదురయ్యెను. ఆ పసువుల చోదకులను ఈ కవులిద్దరు "ఈ మోతలేమని యడుగ, వారు సరినవ మంత్రమున కర్తము లిందువ్రాసియున్నవనిరి. చకితులై బాణమయూరులు మరికొంత దూరమేగిరి. మరల రెండు వేల ఎద్దులపై అట్టిగ్రంథముల మూటలుండుట చూచి, వాటిని వహించువారినడుగ, వారు "ప్రణవమున కవేకార్థముల తెలుపు వ్యాఖ్యానములున్న" వని చెప్పి సాగిపోయిరి. ఇరువురి పాండుల దంభము అస్తమయ్యెను. వసతి ప్రియాపమునకడస్సి ఒకచోట పరుండిరి.

మయూరునకు స్వప్నమున సరస్వతి కనుపడి నభస్థలమున సూర్యుడు చంద్రులున్నారను సమస్యనిచ్చి పూరించమనెను.

జాగరితో మయూరో వాణ్యాశతక్షంద్రం
నభస్థలం సమస్యాపదం వదస్త్య॥
అస్థోత్థితేనవ తేన॥

వెంటనే ఆ కవిశ్రేష్ఠుడు స్వప్నదృష్టయగు సద్దేవికి సమస్కరించి;

"దామోదర కరాఘాత విహ్వలీకృత
చేతసా। దృష్టం చాణూరమల్లేన శతచంద్రం
నభస్థలం॥

(తా॥ శ్రీ కృష్ణుని చేతిదెబ్బతిని చిత్తవిభ్రమము చెందిన చాణూరమల్లునకు ఆకాశమున నూర్గురు చంద్రులగుపడెను.)

వాగ్దేవి మదమంది బాణునిస్వప్నమున ఈ సమస్యనే పూరించమని పృచ్ఛించెను.

బాణోఽపి తత్రైవసుప్తః హుంకారం కృత్వాఽపి కథితా।

(నిద్రలో హుంకరించి బాణుడు ఆ సమస్యనిట్లు పూరించెను.)

తస్యాముత్తుంగ సౌధాగ్రవిలోల వదనాంబుజైః। విరరాజ విభావర్యాం శతచంద్రం నభస్థలం॥

(తా॥ సౌధవిమానముల పైనున్న సుందరీమణుల వదనాబ్జములు ఆకాశమున నూర్గురు చంద్రులవలె విరాజిల్లినవి.)

అప్పుడా పలుకు చెలియ హుంకరించిన బాణుడు గర్వితుడయ్యెను.

"సర్వజ్ఞుడగు పండితుడేలేడు. ఎట్టివరు వరియు 'నేనే పండితుడ'నని, తక్కినవారు మూర్ఖులనుట పాపము." మానవ పాండిత్య మెప్పుడును తారతమ్యములకలది. పాండిత్య మహారమని ప్రణవముపై వ్రాసిన వ్యాఖ్యాన పరంపరల మీరు చూచితిరి. వినయులై జీవితశేషమును గడుపుడురుగాక" యని దీవించి అదృశ్యయయ్యెను.

మామ, అల్లుడును జ్ఞానోదయము పొందినవారై రాజకూటమికిపోయి స్నేహితులై మెలగిరి.

మయూరుని ప్రతిభ, కవిత్వపటిమ వెల్లివిరియుచుండెను. సూర్యశతకమునకు వ్యాఖ్యానము రచించిన జయమంగళ కవి:—

భక్తమాయూర వక్త్రాబ్జ పదవిన్యాసశాలినీ।
వర్తకేవ నటీ వర్తి సభా మధ్యే సరస్వతీ॥

(తా॥ మయూరకవి, వక్త్రాబ్జమందలి పదజాల విన్యాసములు సభామధ్యమున సరస్వతి యను నర్తకి లాస్యమొనర్చినట్లుండెను)

## III

### సూర్యశతక ఆవిర్భావము

కొంతకాలమునకు మయూరునకు కుష్ఠరోగము కొద్దిగ మొదలైను. అద్దానినుండి మోక్షము పొందుటకు సూర్యశతకము చెప్పి ఆదిత్యుని సేవించి కవిసుందర శరీరము పొందెనని పరిశుద్ధమొనర్చెదానిని సూర్యశతక వ్యాఖ్యానమగు ప్రబంధ చింతామణి గ్రంథకర్త యజ్ఞేశ్వరుడు ఇట్లు వ్రాసియున్నాడు. (దీనిని తన కావ్యప్రకాశమున రుయ్యకారుడు ఉదహరించినాడు)

"మయూరకవేః కుష్ఠరోగ ప్రాప్తి కారణం భట్టయజ్ఞేశ్వర కృతాయాం సూర్యశతక టీకాయాం అభిహితం తథాహి। పురాకిల శ్రీ విక్రమార్క సమయాద్ అష్టసప్తత్యుత్తర సహస్ర సమ్మితేషు 1078 సంవత్సరేషు (1022 క్రీస్తాబ్దము) వ్యతీతేషు సంప్రాప్తోదయస్య శ్రీ మద్భోజరాజస్య సభాపద్మరత్నదీపో మహాకవిర్మయూరో ధారానగరమ్ అధివసతిస్మ।
తస్య చ భగినీపతిః కాదంబరీగద్య ప్రబంధ నిర్మాతా బాణకవిః పరమమిత్రం ఆసీత్। అథ కదా చిన్మయూరకవిర్నిశః ప్రాంతే సంప్రాప్త ప్రబోధః కతిచిత్ పద్యాని కవయాం చక్రే। తానిచాతీవ సరస రమణీయాని ఆకలయ్య తదానీ మేవోత్కట పము త్కంఠావశాన్నిజ సహృదే బాణకవయే నివేదయితు—మావాస్తదావాస భవనం అభిజగామ। తత్రచ బాణ కవిర్నిజ వల్లభామ్
—శారద 14వ పేజీలో

—శారద 14వ పేజీలో

మొదటి ఉగాదికి మా అభివందనముల
నందుకోండి — తర్వాత
* * * *
బిన్ని - బొంబే - పార్క్‌స్కిన్ - ట్వీడ్
మొదలగు రకములలో బజారుధరలకంటె చౌకగా మీరు ఆర్డరు యిచ్చిన ప్రకారము ఎలాటి ఫేషన్లలోనైనా మీకు తెలిపిన తేదీకి కావలసిన దుస్తులు తయారుచేసి యివ్వగలమని గర్వముతో చెప్పుచున్నందుకు మన్నింపవలెను.
మావద్ద అన్నిరకముల రెడీమేడ్ దుస్తులు సరసమైన ధరలకు దొరకును.
* * * * * *
సిటీడ్రెస్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ,
ట్రంకురోడ్డు — నెల్లూరు

క్రొత్త
సంవత్సరం
నాడు
మీరందరూ
ఆరోగ్యంగా
వుండా లని
కోరుతున్నాము
★
యం. లోగనాధం
అండ్ సన్సు
Chemists & Druggists
నెల్లూరు



గూడూరు డి॥ ము॥ కోర్టులో

O S. 226 of 53 E P. 291 of 56.

అన్నంరెడ్డి వెంకురెడ్డి —వాది.

గల్లా సుబ్బయ్యవగైరాలు —ప్రతివాదులు.

వాదితొఫ్పు దాఖలు ఆయన బి.షెడ్యూలు:-

గూడూరు సబ్ రిజిష్టరులో చేరిన నెల్లూరు తాలూకా మదమనూరు గ్రామంలో ప్రతివాదులకు హక్కు-అనుభవంగల కోరుమెట్టు:-

(1) స 118 రు పట్టా సర్వే స 240/బి రు యం 4–54 ట్లు సర్వే స 255/2-బి రు యం 4–96 సెంట్లు, సర్వే స 269/బి రు యం 3–94 ట్లు. కల్లు: యం 13–44 ట్లలో సగం యం 6–72 ట్లు సర్కారుపాట రూ. 1500/- లు.

(2) డిటో గ్రామంలో ఇంటికి హద్దులు:- [తూ] దివి వెంకయ్యయిల్లు [ద] దివి వెంకయ్య యిల్లు [ప] యాలపల్లి నరసయ్యయిల్లు [ఉ] యాలపల్లి నరసయ్యదొడ్డి. యీహద్దులలోని 40 అం. స్థలమున్నూ, 2 దూలముల పూరిల్లున్నూ సర్కారుపాట రూ. 200/- లు.

(3) డిటో గ్రామంలో ఇంటికి హద్దులు:- [తూ] పంటకాల్వ [ద] దాదు చెంచుకోటులు స్థలం [ప] దివి వెంకయ్య స్థలం [ఉ] యాలపల్లి నరసయ్యస్థలం. యీహద్దులలోని 16 అం. ఖాళీస్థలం. సర్కారుపాట రూ. 75/- లు. వేలమువాయిదా 31–3–1958 తేది.

—కె. వి. సుబ్బారావు - అడ్వొకేటు.


# మన గద్య నిర్మాతలు

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య

ప్రతి సాహిత్యంలోను ప్రథమంగా గేయం ఉద్భవిస్తుంది. తర్వాత పద్యం పరిఢవిల్లుతుంది. తుదకు గద్యం విలసిల్లుతుంది.

గేయం హృదయసంబంధమైనది. గేయంలోకంటే పద్యంలో కొంతక్లిష్టత ఉంటుంది. వచనం మేధాసంజనితమైనది.

ఈ మూడుకూడా మానవుని దశ పరిణామాల ప్రాదుర్భావాలే.

సంస్కృతంలో ప్రథమంలో పద్య కావ్యాలు, తర్వాత చంపూకావ్యాలు, అనంతరం గద్యకావ్యాలు వెలసినవి.

ఇంగ్లీషులోకూడా ప్రథమంలో గేయ కావ్యాలు, తర్వాత పద్యకావ్యాలు; 16-వ శతాబ్దమువరకు ఇంగ్లీషులో గద్యంలేదు. అనంతరం గద్యం ఆవిర్భవించింది.

మన సాహిత్యంలో చంపూకావ్యాలు, అనగా గద్య పద్య కావ్యాలు, అధికం.

భారతం మనం ప్రథమగ్రంథంగా భావిస్తున్నాం. అదికూడా అష్టాదశపర్వాలో ఆరంభమైనదే.

## గద్యవాఙ్మయ వికాసం

మొదట్లో గద్యమునుకూడా పద్యంలాగానే మాత్రా గణబద్ధంగా వ్రాసేవారు.

గద్యం మూడువిధాలు. వృత్తగంధి, చూర్ణిక, వుత్కళిక.

వృత్తగంధి–పద్యభాగాలు కలది. చూర్ణిక దీర్ఘ సమాసాలులేనిది. వుత్కళిక దీర్ఘసమాస భూయిష్ఠమైన రచన.

ఇలాటి గద్యరచన పద్యంకంటే కష్టం కనుకనే 'గద్యం కవీనాం నికషంవద న్తి' అన్నారు.

వృత్తగంధి గద్యాలు నన్నయ భారతంలో అధికం.

క్రమంగా ఈ గద్యం సరళమైన వచనంగా దక్షిణాంధ్రకవులు ఆరంభించారు కాని ఆ సంగతి నిన్న మొన్నటివరకు ఎవరికి తెలియదు.

ఆంధ్ర సాహిత్యంలో నవీనవచన గంగావతరణమునకు భగీరథునివంటివాడు చిన్నయసూరి.

కానిని నానాముఖ ప్రతిభాశ ప్రవాహగతికి హేతుభూతుడు వీరేశలింగం.

గద్యాన్ని సర్వజన గ్రాహ్యంగా ఉండగలందులకు వ్యావహారిక భాషావాదాన్ని చేపట్టి పండిత భిషక్కుల భాషాభేదజాన్ని బయటపెట్టి వచనాన్ని అందరి అందుబాటులోనికి తెచ్చినవాడు గిడుగు రామమూర్తి పంతులు. ఆయన వాదానికి అనుగుణంగా వచనరచన చేసినవాడు గురజాడ అప్పారావు.

ప్రపంచం మొత్తంమీదనే పద్యరచన నేడు పలుచబడినది. వచన రచన బలపడినది. పద్యాన్ని సాధ్యమైనంతవరకు వచనానికి దగ్గరకు తీసుకొని రావటం జరిగినది. పద్యాన్ని మొన్నటివరకు ఆకారాన్ని నిర్ణయించిన ఛందస్సు అనుప్రాసాది అలంకారాలు అంతరిస్తున్నాయి. వచన పద్యాలుకూడా వస్తున్నాయి.

ఒక్కమాటలో చెప్పవలసివస్తే నాడు గద్యం పద్య ఛాయలతో చెన్నారినది. నేడు పద్యం గద్య ఛాయలతో నడుస్తున్నది. మానవమేధ పెరగటమే దీనికి కారణం.

మనదేశంలో ఇదివరకులేని మహ్యతరగతి పెరిగి ముద్రాణా సౌకర్యములు, ప్రతికా ప్రకటన కారణాలు.

పూర్వం పండితులు పండితులకొరకు గ్రంథాలు వ్రాసుకొన్నారు. అందుచేత పాండిత్య ప్రకర్ష కావలని వచ్చేది.

నేడు సాధారణ ప్రజలకొరకు, రచన ఆవశ్యకత ఏర్పడినది.

రాజకీయాల్లో రాజపోయి ప్రజాస్వామ్యం ఏర్పడినట్లే, సాహిత్యరంగంలోకూడా పండితులుపోయి సాధారణ రచయితలు ఏర్పడినారు. రాజకీయాల్లో వచ్చిన ప్రజాస్వామ్యమే సాహిత్యంలోకూడా అవతరించి అందరికి అందుబాటులోని వచన రచన వచ్చింది.

## శైలీభేదాలు – కారణాలు

చిన్నయసూరి ప్రథమ వచన రచయిత. ఆ కాలమున సంస్కృత పండితులే అధికంగా గ్రంథకర్తలు. సంస్కృత భూయిష్ఠ రచనకే గౌరవం. అందుచేత ఆయన నీతిచంద్రిక, అలంకారిక శైలిలో రచించాడు. తద్వారా గద్య పరమేశ్వరుడని ఖ్యాతిగాంచాడు. ఈ శైలిని 1910 వరకు కొందరు పండితులు అనుకరించారు.

## వీరేశలింగం

వీరేశలింగం – నాటికి ఆంగ్ల ప్రభుత్వం వారి సహాయంవల్ల పెక్కురు విద్యాజ్ఞానం సంపాయించారు.

వీరేశలింగంగారు సంస్కృత ఛాయలను అనుసరించిన గ్రాంథికవృత్తిమైన గద్యాన్ని వీడి, ఆంగ్లభాషా సాంప్రదాయమైన వచన రచన సాగించారు. దీనిలో తెలుగులో పూర్వమున్న శబ్దసాధకశక్తిలేదు. ఇది గ్రాంథికమైనా, వ్యావహారికానికి దగ్గరగా సరళంగా ఉన్నది. అందరకు అర్థమయ్యేది. ఈశైలినే నిన్న మొన్నటివరకు అనుకరిస్తూవుండిరి. 1920 వరకు ఈశైలేవున్నది. దీనికే వీరేశలింగంగారి అనుయాయులు చిలకమర్తి, రాయసం వెంకటశివుడు, చిలుకూరి వీరభద్రరావు, కొమర్రాజు లక్ష్మణరావు, వెంకట పార్వతీశ్వర కవులు, పానుగంటి మొదలగువారు అనుకరిస్తూవుండిరి.

## రామమూర్తి

గిడుగువారు వ్యావహారిక వాదం ఆరంభించుటవల్లను, అదివరకటికంటె అధికంగా ఆసలు గద్యరచన అవశ్యకత, ప్రయోజనము అధికమైనందును, అందరికి అందుబాటులో వుండే వ్యావహారిక రచన ఏర్పాటయినది. దీనికి గురజాడ, ఉన్నవ, శాస్త్రి నర్సారావు, సాహితీసమితి సభ్యులు, శ్రీపాద, చలం, ప్రభృతులు కారకులైరి.

1930 వరకు శిష్ట వ్యావహారికం, 1940 నుండి వ్యావహారికం అధికంగా వ్యాప్తిగాంచింది.

## మనగద్య నిర్మాతలు
## చిన్నయసూరి

చిన్నయ్యసూరి సంస్కృతంలోని నీతి గ్రంథాలగు నీతిచంద్రిక, హితోపదేశము ననుసరించి 'నీతిచంద్రిక' రచించతలచి మిత్రభేదము మిత్రలాభము మాత్రము రచించెను.

ఆంగ్లవచన రచన ననుసరించి, వాక్యవిరామాదులను పాటించిన ప్రథమాంధ్ర వచన రచయిత చిన్నయసూరి.

—తరువ 11-వ పేజీలో

# తెలుగు నాయకుల పన్నాగాలు

★

శ్రీ బూదూరు రామానుజులురెడ్డి

★

తెలుగువారము పేమంచు పలుకువారె
తెలుగు మాయబ్బసొమ్మని తెలుపువారు
పదవుల పొగడింపులకు పొంగి బానిసలుగ
తెలుగుతల్లికె ద్రోహంబు తలచినారు.

పర్లాకిమిడి గాథ పట్టించుకోకుండ
ఇకలించి కప్పదాట్లేసినారు
బళ్ళారిహక్కుపై పట్టుబట్టుటమాని
గుట్టుచప్పుగ కట్టబెట్టినారు
చెన్నపట్టణముపై చెయికేసికొనకుండ
దిమ్మరపడి పర్యాదీసినారు
హోసూరుఆంధ్రుల ఊసెత్తుటేమాని
సవతితల్లిప్రేయమ్ము జరిపినారు

తమిళనాయక తంత్రమ్ము తలధరించి
తిరుతని సహోదరులకొంప దీసినారు
పచ్చిగా లోనకుట్రలు పన్నినారు
తెలుగు నాయకులనుపేర తిరుగువారు.

అంతుమాలిన విశాలాంధ్ర యున్నదటంచు
పైకితెప్పను తృప్తిపరచికొనుచు
కోలారుప్రాంతాల గోలకేపెట్టిన
కన్నడులకు కక్షగట్టినంచు
సరిహద్దుభేదాల సర్దుకొనుటతో
కేంద్రమ్ములో కోపగింతురనుచు
అత్యల్పమగు సమస్యాపరిష్కారాల
త్యాగానికైన సిద్ధమ్మటంచు

చల్లగా ధర్మపన్నాలు వల్లెవేసి
అరవమంత్రుల యభిమాన మాచికొనగ
కృష్ణ, గోదావరుల నప్పగింతుమంచు
పలుకుచున్నారు మనవారు శైసిమాలి.

పచ్చపచ్చని సరిహద్దు ప్రాంతములను
అక్రమమ్ముగ పరులకు నప్పగింప,
గోర్కుగిల్లుచు ఊరక కూరుచుండి
తెలుగువారెల్ల పల్లెత్తి పలుకరేమి?

ప్రాంతములు జారిపోవుచు
సంతాపము గల్గజేయు సమయమ్ములలో
ప్రాంతీయ భేదములతో
పంతులు చెట్టుకొని జుట్టు పట్టెదరేలా?


ఆస్‌బెస్టాస్ శిమెంటు రేకులు
xxxxxx టింబరు xxxxxx
మావద్ద అన్నిసైజులలోను శ్రేష్ఠమైనవి, మిక్కిలి గట్టిదనమైనవి లభింపగలవు
—— స్టాకిస్టు ——
వాకిచర్ల వీరయ్యశెట్టి
సంతపేట ఫోన్ : : 143. నెల్లూరు



పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానిక్ బలానిక్
Diamond 1898 1958 Jubilee
ఆయుర్వేదాశ్రమం [ప్రైవేట్] లిమిటెడ్, మదరాసు–17.

## హైదరాబాదులేఖ ★ ★ ★

# మూసీతీరంనుండి యమునా తీరానికిపోతున్న శ్రీ గోపాలరెడ్డి

—o—

## హైదరాబాదు సాంఘికజీవనంలో వెలితి

### ఏ. సి. మంత్రిత్వం వదంతిగానే వున్నది: కౌన్సిల్ ఏర్పడేవరకు మంత్రివర్గంలో మార్పువుండదా?

కేంద్ర మంత్రివర్గంలో స్థానం లభించినా, లభించకపోయినా ఈసంవత్సరంమార్చి నెలలో డా. గోపాలరెడ్డి గారు, సంజీవరెడ్డి మంత్రివర్గం నుంచి నిష్క్రమిస్తారని, కొంత కాలం క్రితం ఈ లేఖల్లో తెలిపాము. అలాగే గతవారం విశాఖపట్టణం, నెల్లూరుజిల్లాలో పర్యటిస్తూ ఉండగా, ఆయనకోసం ప్రధాని నెహ్రూ ఢిల్లీనుంచి ట్రంక్ ఫోను చేశారు. తరువాత ఆయన పేర, ముఖ్యమంత్రి పేర ఉత్తరాలు కూడా వచ్చాయి. చివరికి, ఆయన్ను కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రిగా నియమిస్తూ ఢిల్లీనుంచి ఆయన ప్రతిపత్తి, బాధ్యతవహించబోవు శాఖలనుగురించి ఎన్నో ఊహాగానాల తరువాత, ప్రకటన వెలువడింది. 24 వ తేదీన ఆయన హైదరాబాదులో పదవీ విరమణ చేస్తారు.

ఉమ్మడి మద్రాసులో, ఆంధ్రలో, తరువాత ఆంధ్రప్రదేశ్ లో ఎనిమిది సంవత్సరాలు ఆర్థిక మంత్రిగాను, కొంత కాలం ముఖ్యమంత్రిగాను వ్యవహరించిన వ్యక్తిని మంత్రివర్గ సభ్యత్వంలేని మంత్రిగా నియమించడం విచారకరమే కాని గోపాలరెడ్డిగారిపై ప్రధాని నెహ్రూ పెట్టుకున్న ఆశలు నెరవేరితే, భారత ఆర్థిక మంత్రిత్వ అధిపత్యం త్వరలోనే ఈయన్ను వరిస్తుందనడంలో సందేహంలేదు. నిజానికి ఇప్పటి పదవిని వహించమని కోరుతూ, ప్రధాని నెహ్రూ ఇలాంటి హామీని గోపాలరెడ్డిగారికి, సంజీవరెడ్డిగారికి యిచ్చారనికూడా తెలుస్తోంది.

గోపాలరెడ్డిగారి అభిరుచులు; చిన్ననాటి నుంచీ, సాహిత్యం, కళోపాసన. కాని ఆర్థిక వ్యవహారాలంటే అభిమానం. 1945 లో జైలు నుంచి విడుదలైనప్పటినుండి, మద్రాసు ఆర్థిక మంత్రిపదవి వహించాలని అభిలషించారు. చివరికి కృతకృత్యులయ్యారుకూడా. అప్పటి నుంచి ఆంధ్ర రాజకీయవాదుల్లో ఆర్థికవ్యవహారాల్లో ప్రవీణులని చెప్పదగిన ఇద్దరిలో ఈయనొకరయ్యారు. మరొకరు తెన్నేటి విశ్వనాథంగారు. ఆర్థికమంత్రులుగా వీరి స్వభావాలు ప్రధానంగా విభేదిస్తాయి. సాహసోపేతమైన కొత్త పద్ధతులను అవలంభించడానికి ఎదురుచూసే వ్యక్తి తెన్నేటి. గోపాలరెడ్డి ప్రధానంగా పరిపాలనాదక్షుడు. తెలియని మార్గం తొక్కడం ఆయనకు నచ్చదు. ప్రభుత్వాదాయం, దాని ఖర్చుకంటే మించి వుండాలని లార్డ్ కీన్సుకుపూర్వం, యూరపు అమెరికా దేశాల్లో ఒక విశ్వాసం ఉండేది. ఆ దృష్టితోనే ఆర్థిక విధానాలను రూపొందించేవారు. గోపాలరెడ్డిగారుకూడా ఇలాగే నమ్మేవారని, సంప్రదాయ సిద్ధమయిన ఆర్థిక సిద్ధాంతాలే ఆయనకు మార్గదర్శకాలని, రాష్ట్ర ఆర్థికమంత్రిగా గత దశాబ్దంలో ఆయన అవలంభించిన పద్ధతులు, విధానాలు సూచిస్తున్నాయి. కొత్త ప్రాజెక్టులను చేపట్టడం కంటే, ప్రభుత్వ "కేష్ ఎండ్ మీన్స్ పొజిషన్" తృప్తిగావుండడం ఆయనకు ప్రధానం. అప్పుడే ఒడుదుడుకులు లేకుండా ప్రభుత్వ నావ సాఫీగా ప్రయాణిస్తుందని ఆయన భావిస్తారు.

కేంద్రంలో ఆర్థిక వ్యవహారాలశాఖ (మినిస్ట్రీ ఆఫ్ ఎకనమిక్ ఎఫైర్స్) చాలా ముఖ్యమైనది. బడ్జెటు, పన్నులు, విదేశ మారకం, విదేశసహాయం, రిజర్వుబ్యాంకు, పారిశ్రామికసహాయసంస్థలు, జీవితభీమాసంస్థ- ఇవన్నీ ఈ శాఖక్రిందికే వస్తాయి. ఒకరాష్ట్ర ఆర్థిక విషయాలకు పై వ్యవహారాలకు ఏమాత్రం సంబంధంవుండదు. పైగా ప్రజాస్వామిక పద్ధతిని సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలని ప్రభుత్వలక్ష్యం. ప్రపంచ రాజకీయచరిత్రలో ఇలాంటి ప్రయోగం ఇదివరకు ఎక్కడా, ఇంతపెద్ద ఎత్తున జరగలేదు. అంటే ఎప్పటికప్పుడు కొత్తపంథాలో ఆలోచించి, నూతన ప్రయోగాలను చేయడానికి సిద్ధంగావుండాలి. దీనిపైనే ఆర్థికమంత్రిగా గోపాలరెడ్డిగారి భవిష్యత్తు ఆధారపడి వుంటుంది.

స్నేహపాత్రత, సౌజన్యత, సంస్కారం సహజలక్షణాలుగాగల గోపాలరెడ్డిగారు భారతరాజధానిలో తప్పకుండా రాణిస్తారు. హైదరాబాదు నగరంలోవున్న ఈపన్నెండు పద్నాలుగు మాసాలలో తనకొక ప్రత్యేకమైన ప్రపంచాన్ని సృష్టించుకున్నారుఆయన. ఉర్దూ, తెలుగు కవులు, కళాకారులు ఎప్పుడూ ఆయనచుట్టూ వుండేవారు. సభలకు సమావేశాలకు గోపాలరెడ్డిగారికోసం ప్రయత్నించి విఫలమైన తరువాతనే ఇతర్లకోసం చూసేవారు. హైదరాబాదు సమాజ ఉన్నత వర్గాలలో ఆయనకు లభించిన ఆదరణ, ఆంధ్రప్రదేశ మంత్రివర్గ సభ్యులలో, మరెవరికీ లభించలేదు. మంత్రులు ఉండతగని వ్యక్తులమధ్య, ఆయన అప్పుడప్పుడూ కనపడినా, దానికి స్థానికులలో ఎవరు ఎవరో, వారి పూర్వోత్తరాలు ఏమిటో ఆయనకు తెలియనందువలనే కాని మరోకందుకు కాదు. ఆయన "మూసీతీరంనుంచి యమునా నదీ తీరానికి తరలి పోయి" నందున హైదరాబాదు సాంఘిక జీవనంలో వెలితి ఏర్పడుతుంది.

*

గోపాలరెడ్డిగారు ఢిల్లీకెళ్లేవార్త ఖాయం కాగానే ఏ. సి. సుబ్బారెడ్డిగారు మంత్రి అవుతారని, ఇది సహజమైన పరిణామంగా అందరూ చెప్పుకుంటున్నారు. అయితే ఈయనకు ఆర్థికశాఖ ఇస్తారనడంలో సందేహం వుంది. చాలాకాలం నెల్లూరు పురపాలక సంఘాధ్యక్షుడుగా, స్థానిక స్వపరిపాలనలో ఆయనకు చాలా అనుభవంవుంది కాబట్టి ఆయనకు ఆశాఖనే ఇస్తారనీ, బ్రహ్మానందరెడ్డి గారికి భూమ్యాదాయశాఖను, కళా వెంకటరావు గారికి ఆర్థికశాఖ, భూసంస్కరణలశాఖ ఇస్తారని తెలుస్తుంది. అయితే భూసంస్కరణల శాఖతనచేతప్పగిస్తే, భూమ్యాదాయశాఖకూడా తనక్రిందనే వుండాలనీ, లేకపోతే సంస్కరణలకు సారథ్యం వహించడం తనకు చాలా కష్టమని వెంకట్రావుగారు భావిస్తున్నారని కూడా తెలుస్తుంది. గోపాలరెడ్డిగారు ఇప్పుడు రంగంలో లేరు కనక, సంజీవరెడ్డిగారికి ప్రత్యర్థిగా — ఆయన అంగీకరిస్తే — ఏ. సి. సుబ్బారెడ్డిని బలపరుస్తామని చెన్నారెడ్డి ప్రభృతులు తెలియజేశారని, ఈ విషయాన్ని ఏ.సి. గారు ముఖ్యమంత్రి చెవిన పడేట్టుచేశారని కూడా గృహవరుని వార్త ఒకటి ప్రచారంలోవుంది. అసలు కౌన్సిలు వచ్చేవరకు మంత్రివర్గంలో మార్పుల విషయాన్ని ముఖ్యమంత్రి తలపెట్టకపోవచ్చునని, అప్పటివరకు ఆర్థికశాఖనుకూడా తానే నిర్వహించవచ్చుననికూడా భావించడానికి ఆధారాలు కనపడుతున్నాయి.

*

—కొరవ 10-వ పేజీలో



1937 లో రాజాజీ నాయకత్వమున ఏర్పడిన ప్రథమ కాంగ్రెస్ మంత్రాంగం. ఎడమవైపు నిల్చొనివున్నవారిలో మొదటివారు శ్రీ గోపాలరెడ్డి


## ఉగాదికి

ఆంధ్రదేశ చేనేత సహకార సంఘమువారి

## శుభాకాంక్షలు

★

ఈ శుభసమయమున

## కోప్ - ఫాబ్రిక్సు

వస్త్రములను మరచిపోకండి

★

మా విక్రయశాలలు ఆంధ్రప్రదేశమంతటనూ,

మరియు

మద్రాసు, బెంగుళూరు, కటక్

నగరములలోకూడ గలవు

విడిప్రతి : 0-2-0

# ★ జమీన్‌రైతు ★

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు

| సంపుటి 30 | విలంబి, చైత్ర శుద్ధ పాడ్యమి<br>30 ఫాల్గుణం, 1879. (21-3-58) | సంచిక 12 |
| --- | --- | --- |

## డాక్టరు గోపాలరెడ్డి

రెండు దశాబ్దాలపాటు ఆంధ్రరాజకీయాలలో ప్రముఖనాయకుడుగా, కాంగ్రెస్ మంత్రాంగములలో అనల్ప-ఘనీయుడైన వ్యక్తిగా రాష్ట్రానికి ఎంతో సేవ చేసిన డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి గారు కేంద్రమంత్రిగా పోతున్నారు. ఉన్నతపదవి నధిష్ఠిస్తున్న శ్రీ రెడ్డి గారికి నిండు హృదయంతో వీడ్కోలిస్తున్నాము.

ఆంధ్రదేశంలో గోపాలరెడ్డిగారివలె పరిపాలనానుభవంగల వ్యక్తి మరొకరు లేరు. అందులో ఆర్థికశాఖను సంబంధించి వారు లేనిలోటు పూర్చడం కష్టసాధ్యమైన విషయం. వారివలె, వ్యక్తిగతంగా ప్రజాభిమాన దురభిమానాలను పరకుచేయకుండా, రాష్ట్ర ఆర్థికస్థితిని చక్కబరచుటకు మొండిగా నిలబడగల వ్యక్తులు దొరకరు. ధనశక్తిని చూచుకోనకుండా, ఋణబాధను తలచుకోనకుండా, కేంద్రంనుండి రాగల సహాయాన్నిగూర్చి వాస్తవిక అంచనాలను వేసుకోనకుండా, ప్రజలు మోయవలసిన భారాన్నిగూర్చి చెప్పకుండా, క్వొరపడి ప్రజలకు వాగ్దానాలు చేయడం వారి చేతగాకపోయింది. 'ప్రజాభిమానాన్ని కోల్పోయినాసరే, పన్నులేసి అభివృద్ధి కార్యాలను చేయడం ఆర్థికమంత్రి విధ్యుక్తధర్మం' అనే తత్వం వారిది. పన్నులమంత్రి అంటే వారు చిన్నబోలేదు. 'మీ వృత్తియిది' అంటే అగౌరవం చెందలేదు. ఏవిధంచేతనైనా రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళాకోరు స్థితికి రానీకూడదనేదే వారి పట్టుదల. ఇటీవల ఋణాలు, శిస్తులు, పన్నులు వసూలు, పొదుపువ్యయం విషయంలో అధికార్లను తరిమి సద్యఃఫలితాలను సాధించడం వారి యీ పట్టుదలకు నిదర్శనం. ఇలాంటి శ్రద్ధను కనుపరచే వ్యక్తి, ఈవిధంగా అపవాదాన్ని సైతం నెత్తిన వేసుకొనుటకు సిద్ధపడేవ్యక్తి, మన ఆర్థికశాఖకు దొరకడం దుర్లభమని మా అభిప్రాయం.

చాలకాలం ఖర్చుపెట్టని కఠినుడుగా పేరుపొందిన ఆర్థికమంత్రిఅయినా, ఇరిగేషను, విద్యవిషయంలో వారు ఎంతో వుదారంగా, ఎంతో సహాయకారిగా రాష్ట్రానికుపకరించారు. నేడు రాష్ట్రంలో యిన్ని హైస్కూళ్లు పనిచేస్తున్నవంటే, అది చాలవరకు గోపాలరెడ్డిగారు కనబరచిన ప్రత్యేకశ్రద్ధవల్లనేనని చెప్పక తప్పదు. వారు సాహిత్యప్రియులు, కళాహృదయులు. మద్రాసు ఆర్థికమంత్రిగా నాటకాదులను వినోదపుపన్నునుండి మినహాయించి, తమ కళాహృదయాన్ని చాటుకున్నారు. మూడవ ఫారంవరకు బాలబాలికలకు వుచితవిద్యను ప్రసాదించింది వీరే.

ఈ నెల్లూరు మండలానికి వారు పెట్టనికోట. స్థానికాభిమానంలేదనే అపనిందకు గురియైనారు గోపాలరెడ్డిగారు. కాని జిల్లాకు శాశ్వతప్రయోజనకరమైన కార్యాలు కొన్ని చేసి వేశారు. పెన్నానదికి బ్రిడ్జి, ధర్మల్ స్టేషను, టి.బి. ఆసుపత్రి మున్నగునవి వాటిలో కొన్ని. అయితే వారు ఆర్థికమంత్రిగా, ముఖ్యమంత్రిగా వున్న ప్రత్యేక ప్రయోజనాన్ని వారి మండలం పొందలేదు.

మంత్రిగా వారు మహోన్నత ప్రమాణాలను సృష్టించారు. స్థానిక దురభిమానాలుగాని; ఆశ్రిత పక్షపాతాలుగాని; పరిపాలనలో కోద్యాలుగాని వారి మంత్రిత్వంలో మచ్చుకైనా కానరాలేదు. దీనివల్ల ప్రథమంలో వారి ఆత్మీయులనుకునేవారే బాధపడ్డారు. అభిమానులు దూషించారు. ప్రజలు నిందించారు. రాజకీయంగా వారి ప్రత్యర్థులు దీనిని ఆసరాగా తీసుకొని అదిపనిగా ప్రచారం చేసిన సందర్భాలుకూడా లేకపోలేదు. కాని వారి విశాలదృష్టిని, విశిష్టవర్తనను తెలుసుకొనుటకు, అర్థంచేసుకొనుటకు ఎంతోకాలం పట్టలేదు. ఆ విషయాలలో యీనాడువారు గౌరవనీయులు.

రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడుగా రాష్ట్రానికి వారుచేసినసేవ స్వర్ణాక్షరాలతో లిఖించదగినది. చీలిపోయిన కాంగ్రెస్ సోదరులను చేరదీసి, సమైక్యపరచి, కమ్యూనిస్టులకు చావుదెబ్బగొట్టి, విశ్వవిఖ్యాతిగాంచారు; కాంగ్రెస్ ప్రతిష్ఠ, నెహ్రూగారి గౌరవము నిలిపారు. కాని వారు పొందగోల్పిన యీ విఖ్యాతి, వారు రాష్ట్రకాంగ్రెస్‌ను వీడినదాది పడుతూ, యీనాడు పూర్వస్థితికి దిగజారిపోయింది. తిరుగా గోపాలరెడ్డిగారిబోటి [illegible] ఆంధ్రకాంగ్రెస్‌కు అధ్వర్యం వహించవలసిన అవసరం ఎంతైనావున్నది. కాని ఆ అవకాశం దాటిపోయింది.

ముఠాకట్టి, రాజకీయ ఆధిక్యత సంపాదించడం గోపాలరెడ్డిగారికి చేతగాలేదు. ఒకవేళ ఒక వర్గంలో అనుచరుడుగా వుండివుంటే, ఆపరిస్థితులు వేరుగా వుంటాయి. ఇతరులను మెతలువంచి తన ధోరణికి ఒప్పించగల శక్తి కూడా వారిలో లోపించివుంటే వుండవచ్చు. కాని బాధ్యత తనదైనపుడు వారు ముఠారహితంగానే వ్యవహరించారు. రాష్ట్రకాంగ్రెస్‌లో అన్ని వర్గాలను ఏకం చేశారు; రాష్ట్రమంత్రివర్గంలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యమిచ్చారు; కడకు యీ ముఠా రాహిత్యమే వారిని ముఖ్యమంత్రిత్వానికి దూరం చేసింది, సంజీవరెడ్డి మంత్రివర్గంలో చేర్చింది. గోపాలరెడ్డిగారి యీ ముఠారహిత ప్రవృత్తి కొందరికి విచిత్రంగా తోచింది; విపరీతంగా కనబడింది; కొందరికి నష్టకారిగాకూడా పరిణమించింది. కాని వారిలోని యీ సుగుణమే వారి వున్నతికి కారణమైంది. గోపాలరెడ్డిగారు అందుబాటులో లేనివారని, దగ్గర చేరనివ్వరని ఎంతో అసంతృప్తి. కాని అధికారంలో నిష్పాక్షికంగా వుండుటకు, ఆ లక్షణాలు వారికి సహజ కవచంగా వుపకరించాయేమో!

గోపాలరెడ్డిగారు కేంద్రానికి పోవడం ఒకవిధంగా సంతోషకరంగా, మరొకవిధంగా నష్టదాయకంగా వున్నది. వ్యక్తిగా వారి వున్నతిని కాంక్షించినపుడు సంతోషమే గాని, రాష్ట్రము మండలము వారి సాన్నిహిత్యాన్ని సేవాభాగ్యాన్ని కోల్పోతున్నందుకు మాత్రం విచారమే.



9 వతేది శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో డాక్టర్ గోపాలరెడ్డిగారు గాంధీజీ శిలావిగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీయుతులు గోపాలరెడ్డి, తిక్కవరపు రామరెడ్డి, పొణకా కనకమ్మ ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు.



కస్తూరిదేవి విద్యాలయం బహుళార్థ సాధక భవనాలకు శ్రీ గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు.



శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారి రూపపటాన్ని కూడా శ్రీ గోపాలరెడ్డిగారు కస్తూరిదేవి విద్యాలయంలో ఆవిష్కరించారు.

గోపాలరెడ్డిగారిబోటి అనుభవశాలునికి, మంత్రిమండలి [illegible] చేయడం దీని అసంతృప్తిని కల్గిస్తున్నది. ప్రక్కరాష్ట్రంలో వున్నవారిలో అర్ధభాగాన్ని మించగడం రాష్ట్రదురభిమానం కానపుడు, అన్నతగల వ్యక్తికి క్యాబినెట్ ర్యాంకు యివ్వడంలో దాన్ని పక్కించడంలోకూడా లేనటు వుండదు. ప్రస్తుతం 'మంత్రిపదము' గా తీసుకోబడుతున్న శ్రీ గోపాలరెడ్డిగారు అచిరకాలంలోనే 'మంత్రి' కాగలరని ఆశిస్తూ, వారి నభినందిస్తూ, సోమశిల – కావలి, కనుపూరు కాల్వల విషయం జ్ఞప్తిపరుస్తూ, వీడ్కోలిస్తున్నాము.

———

# కాంతి చక్రములు

### శ్రీ ఉండేల మాలకొండారెడ్డి

***

రాణికి, పేదరాలికిని
రంగులసాటిక్ జేకీతి గా
జాగెను గొర్పి, పసుపతి
నిమ్మకలాలు, మహోగ్ర సంస్కృతి
ప్రాణములివ్వి, గాజులు, ప
వన్నమణిస్థగితమ్ము, కెల్లపూ
లోఁబులు రెండు క్రైకోమఁ, వ

పూర్వము నీ నవకాంతిచక్రముల్.
సీతమ్మ ముంజేయి చెందమ్మి మొగ్గకు
గింజల్కమ్ముల వతికించినావఁడ,
తరుణవిన్యాస్త కరశాఖ శాఖల్
వంచి, క్రొంజిగురాకు లుంచినాఁడ,
తెలిమీది చిత్రాంగి మెఱుఁగు కైతివెలు
నిమిరి, పూరెంపముల్ నింపినాఁడ,
కార్మికసుందరి కర కార్మికమునకు
గజ్జెల కింజని కట్టినాఁడ,

చిటువసగసె కరిచయమునకఁ జిగురుఁబోండ్ల
కరములు గ్రహింపఁగల కళాపరిణతుండ!
కావ కంకణ విక్రయ క్రయచణుండ!
కాంతివలయోజ్జ్వలద్భాగ్యకరయుతుండ!

మ్రోగించుకా రతిబాల కిన్నెరలు మీ
ముంజేతు లల్లాడుచో,
సాగించుకా నిరతమ్ము మన్మథ ధను
ర్జ్యాటంకృతుల్ ప్రోల్లసత్
రాగమ్ముల్ మెలకొత్త మీ ప్రియుల చి
త్తక్షోణీ; సమ్మోహన
శ్రీ గమ్మ్ముల్లు, వీని సొక్కపరి సం
సేవించి, చూడండఁకా.

మెరుగుమీఁగడతోడి పెరుగు చిక్కఁడి కావు
కన్నె ముందు నటించు కవ్వమునకు,
సిరులిచ్చు వరిపంటఁ దలుగు మాశెరల గు
ప్పిరులఁ గ్రోల్లులుకు లవిత్రములకు,
కమ్మని గుత్తివంకాయ తాళింపు, "వం
యనాడించు నిల్లాలి యంగుళులకు,
జిలిబిలి ముద్దువల్కుల ముత్తెములు చెక్కు
కవయిత్రి జాలువా గంటమునకు,

ఆ తపంబు, రసస్ఫూర్తి, అల్పఁగలకె
గా మలారముల్లోఁ గొంటెనవ్వునవ్వు
గాజుల సరాల మధుర నిక్వణము లేక?
కళలు నేర్చిన కలకంఠ కంకులార!

ఇవి మించుఁదీవెలు నవవధూమణిబంధ
సంగతి మోహముప్పొంగఁజేయు,
ఇవి యింద్రచాపముల్ యువతీకరస్పర్శ
పద్యమ్ములై సుమాస్త్రములుకురియు,
తరుణ మృణాళ పల్లవులివి, దాంపత్య
పరసీలఁ ప్రేమపుష్పములఁబూయు,
మెలవంకలివి, గేహినీమణి ముంజేత
నటియించి సౌందర్యకటలమఁడుచు,

ఆదిమ సువాసినులనుండి, ఆధునిక సు
వాసినులదాక మెత్తల నందికొన్న
మాననీయ సౌందర్య సామగ్రులివ్వి,
తొడిగి, పరిచూచి, మూల్యమ్ము
లిడుఁడు పిదప.

పూత పిందె కాలు లేత మామిడి గున్న,
గాలా మొట్టెలున్న కలికి మిన్న;
నిత్య చైత్రలక్ష్మి నృత్యకేళికాల,
ఆమె కాలు మోపినట్టి నేల;

గాజులాలించి చేసి, గడియారమును గట్టి
తిరుగ ఖర్చి పడుచు! తెలిసికొనుము,
కకర కీకపాత శిథిలవల్లికవోలె
చిన్నపోకు నీదు చిన్నచేయి.

---



కాల చిత్రకారుడు చిరంజీవి
పి. శ్రీధర్ వ్రాసిన చిత్రం
ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి

---

# విలంబి రాక

★

### శ్రీ చిల్లర వెంకటరమణయ్య

తలిరుల మెక్కి కోయిలలు
తీయ్యతీయంగ నుచుండెఁ గీరకం
స్థలు గమలొచు జొంపములఁ
గూయుచునుండె మనోహరంబుగాఁ
జలి యటుపోవ మెల్లగను
జల్లని గాలులు వీవసాగెడిన్
గలగల పండుటాకులను
గంటలు మ్రోగె 'విలంబి' వచ్చుచున్.

పైరులఁ బచ్చలం జెలఁగి
బంగరు పంటలు పండు క్షేత్రముల్
మీ రెము వస్త్రముం గలిగి
యొప్పచునుందురు సర్వమానవుల్
ధీరము నీతి విక్రమము
పెంపువహింతురు భూధ్ర పేంద్రులున్
పూరముగా సుఖంబులను
బొందు 'విలంబి'ని లోకమంతయున్

ఆంధ్రుల బుద్ధివైభవము
లాంధ్రుల వీరపరాక్రమంబులున్
ఆంధ్రుల శిల్పచాతురియు
సాంధ్రుల సర్వమతాదరంబులున్
ఆంధ్రుల రాజ్యపాలనము
సాంధ్రమహోజ్జ్వల కీర్తిసంపదల్
ఆంధ్రప్రదేశ గౌరవ మ
నంతముగా జగమెల్ల ప్రాకెడిన్.

రంజిల్లన్ బహుళప్రజాళికలతో
రమ్యంబుగాఁ బాలనల్
పుంజీభూతము గాఁగ రాజ్యరమలం
బొంగారి సప్తాంగముల్
సంజాతవ్యథ లెల్లఁ బాయ సుఖముల్
సందీప్తమై యొప్పఁగా
సంజీవ్యగ్రప్రధాని యాంధ్రజగతిన్
సంప్రీతి రక్షించుతన్.

వినయ సౌశీల్య విశేష వైభవముల
విద్యార్థిలోకంబు వెలయఁగాత
బహుళార్థసాధక పథకాల మెఱుపుచు
సాంధ్రమంత్రివర్గ మమరఁగాత
దేశదేశంబులఁ దేజంబు మెఱయంగఁ
గేంద్రప్రభుత్వంబు గెరలఁగాత
ధనధాన్యములు పెల్లు తామరతంపరై
ఆల్లారుముద్దుగా నలరఁగాత

దేశభక్తియు దీక్ష శక్తి దేహబలము
నంతకంతకు నధికమై వింతగొలుప
కాంతి సౌఖ్యంబు సౌజన్య మెంతొ యొప్ప
రాజమార్గాన సాగుత రాజ్యరథము.

---

## గుంటూరు 1-వ అ॥ డి॥ ము॥ కోర్టులో

S. C 1310 of 55. E. P. 1172 of 57.

పరిమి రాధాకృష్ణమూర్తి —వాది.
తోలుబూరి నాగభూషణం —ప్రతివాది.

వాదితరఫు దాఖలుచేసిన పట్లికేషను యీ నెంబరులో ప్రతివాది తా॥ యీడిగువ సుద హరించిన స్థిరాస్థిని పై కోర్టువారి యెదుట 4-4-1958 తేదిన బహిరంగముగా వేలము వేయబడును.

షెద్యూలు:- గుంటూరు డి॥ గుంటూరు సబ్ డి॥ లో చేరిన గుంటూరు రాజాగారి తోటలోని ప్రతివాది తా॥ జప్తియియి వేలం కావలసిన స్థిరాస్థి వివరము:-

మున్సిపల్ పాతవార్డు నెం 5 రు కొత్తవార్డు నెం 10 రు బ్లాకు నెం 4 రు టవును సర్వే నెం 649 వి స్తీర్ణం యి 19-261 చతురపు అడుగుల మింటాయితి ప్రతివాది తా॥ నెం 307 రు అసె స్మెంటు నెం 15223 రు గల స్థలంలో కట్టివున్న దాబాయిల్లు స్థలంకు హద్దులు:- [తూ] పోలి శెట్టి తాతయ్యగారి స్థలంకున్న - ప్రతివాది తాలూకు రాతిగోడ హద్దు 23 అ. 6 అం. [ద] మారదుగు నారాయణగారి కాంపౌండు గోడ [ప] సత్తారు బజారు అ. 23 అం [ఉ] చెంచుల పూరియింట్లు స్థలం అ. 42 అం. యీ నాలుగు హద్దులలోని సుమారు 920 చతురపు అడుగుల స్థలమున్ను, దాబాయిల్లున్ను, తలుపులు, ద్వారబంధములు వగైరాల యావత్తైన సామానులు ప్రతివాదులకుగల అన్ని హక్కులతో సహాయున్ను.

—ఆర్. యల్. నారాయణ,
వాదితరఫు అడ్వకేటు.

---


### జమీన్ రైతు చందా

సంవత్సరంచందా రూ 6-50 న. పై.
అర్థ సంవత్సరానికి రూ 3-50 న. పై.
విడి ప్రతి 12 నయాపైసలు


---


మా అభిమానులందరికిని ఉగాది అభినందనలు

## కోమలవిలాస్

ఉత్తమతరగతి
భోజన -
వసతి గృహం

ట్రంకురోడ్డు — నెల్లూరు

రుచికరమైన గృహవంటకాలు - పరిశుభ్రమైన వాతావరణం -
చక్కని వడ్డన - మంచి ఆదరణ.

★ అన్ని సౌకర్యాలు గల మా 'నియోకోమలవిలాస్'
గదులలో విడిది చేయండి.

పి. యస్. వెంకటాచలం - ప్రొప్రైటరు.


---


నూతన సంవత్సరం—
ఉగాది సందర్భమున

* * * *

గత సంవత్సరం అంతా మాకు ప్రోత్సాహమిచ్చిన
మా అభిమానులకు-మిత్రులకు నూతన సంవత్సర
ఉగాది శుభోదయవేళ

మా అభివందనాలు

నైలాన్సు - పారగణా నైలాన్సు
యింకా ఎన్ని వస్త్రములు వచ్చియున్నవి.

## విజయలక్ష్మి హాల్

చిన్నబజారు :: నెల్లూరు


---


## వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు

ఆలమూరు పోస్టు తూర్పుగోదావరిజిల్లా ప్రశస్తమైన ఆయుర్వేద
ఔషధములు లభించును. ఆంధ్రప్రదేశ మంతటను
బ్రాంచీలు, ఏజన్సీలు గలవు.

బ్రాంచి:- ట్రంకురోడ్డు — నెల్లూరు.

## గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. E. No. 272 of 57

కొట్టునుంట పెంచలు నాయుడు —వాది.

అన్నం మునస్వామి —ప్రతివాది.

ప్రతివాదికి దావానోటీసు:— వాదికిచ్చిన పత్రికా 15–9–1954 తేదీన వ్రాసియిచ్చియుండు ప్రోనోటు అసలువడ్డీ రూ. 116-50 యీలు రాబట్టుకొనుటకుగాను వాది యీ దావాను తెచ్చియుంటున్నాడుగాన ప్రతివాది అయిన నీకు ఏదైనా ఆక్షేపణలు యున్న యెడల 7–4–1958 తేదీన పగలు 11 గంటలకు కోర్టువారికి మనవిచేసుకోవలయునని యీ నోటీసు మూలకముగా నీకు తెలియపర చడమైనది.

—డి. వి. రమణయ్య - వాది అడ్వొకేటు.

## గురజాల డి. ము. కోర్టులో

రాపట్ల S.C. 111/52, E.P. 426/57

సోమేపల్లి కోటయ్య —పిటీషనరు

దాసరి రామయ్య వగైరా— రెస్పాండెంటు.


To: దాసరి రామయ్య సా॥ రాజాపాలెం - ఫత్తేపల్లె తా॥ యీ నెంబరులో వాదినీ వగైరాలపైన అమలు చర్య జరిగించవలసినదిగా కోరుచూ అమలు దరఖాస్తు దాఖలు చేయగా మీకు హేతువ నోటీసు నిమిత్తము 1–4–58 తేదికి పై కోర్టువారు వాయిదా వేశారు. మీకు గల ఆక్షేపణలను పదిరు తేది వుదయం 10 గం॥కు పై కోర్టువారితో మనవిచేసుకోవలెను.

—సి. అల్లయ్య, పిటీషనరు వకీలు.

## ఎల్లరకును మా నూతన సంవత్సర శుభాకాంక్షలు



మీ గృహములను అలంకరించుటకు హైదరాబాదుఆల్విన్ కంపెనీవారి స్టీల్ బీరువాలు, అన్ని సైజుల ర్యాకులు - యినుప పెట్టెలు చక్కనివి - అందమైనవి మీవద్ద దొరకును.



స్టీలు మడత కుర్చీలు - మడత టేబిల్సు మొదలగు స్టీలు సామానులున్నూ -

చిత్తూరువారి "న్యూ ట్యూను" వప్పరమెంట్లున్నూ హోల్‌సేల్‌గా దొరకును.

ఇవి ఆంధ్రదేశములో తయారైనవన్నమాట మరువవద్దు.

### సి. యం. ఆర్. అండ్ కంపెనీ,

ట్రంకురోడ్డు (గాంధివిగ్రహంవద్ద) నెల్లూరు

## మా ఉగాది వాంఛ!

యీ సంవత్సరములో మా నేతిమిఠాయిని భుజించినవారంతా ఆరోగ్యముగా మిసమిసలాడుతూ సంవత్సరమంతా ఉత్సాహంగా ఉండవలెనని కోరుతున్నాము.

వందనములు

### శ్రీ రమణ నేతిమిఠాయి స్టాల్

ట్రంకురోడ్డు • • నెల్లూరు

## పీ నస్ బుక్ హౌస్

ట్రంకురోడ్డు * నెల్లూరు

మా ఖాతాదారులకు - అభిమానులకు

నూతన సంవత్సరాది వందనములు

ఇకపై కూడా తమ మమ్ములను ప్రోత్సహించవలసినదిగా కోరుచున్నాము.

—యస్. సుబ్బరామయ్య అండ్ బ్రదర్స్ - ప్రొప్రైటర్స్.

# శివారెడ్డి వేదాంతం

ఒకడు వేదవాదం, వొకడేమో మాయావాదం,
వొకడు బ్రహ్మాణుండు, వొకడువాల,
యిక్కడున్నవలెకే యీ తారతమ్యాలు
వచ్చి యేడికెళ్తై వర్వమొకటే.

ఆతిదరిద్రుడైన రాగస్థితిమంతు
డైన, వ్యాల్యుడైన, యధికుడైన
పుట్టిగిట్టులోన యీ తేగడాపాకొన్న
సమ్మకొస్తె పొరకి వచ్చినట్టు!

మగువ నొకతె తెలిసి మగవాణ్ణి పుట్టించి
మచ్చుజల్లి యేదో మంత్రమేసి
యాటబొమ్మ వైఖరాడించు వాదమ్మ
కడుపుగాల యెంత జోరందగాదు.

ఎందుకొచ్చినా మెం యిపదుబంపించారో
కడుపులోకి! వీరకాయదిక్కు!
యిల్లు వాకిలెందో, పెళ్ళామువిడ్డెందో
కోడలెందో! పెద్ద గోడవగుండి.

ఎవరుకొవ్వేతమ్మ యీరోజు యింట్లోను
రేపు మంట్లో బ్రతికె మాపురేదు,
మునిసిపోకుకిం డ్రి మూనాన్నల్ల మచ్చట్లు
చావు నిజము, యముడు సద్దుకోడు.

మట్టిబొమ్మ, నట్టి మలమూత్రభాండమ్మ,
పాడుబద్దకొంప, బిడికెవార
రామరామ! కోట్లకొలాలు యేందిందో
వాంతివచ్చు దీని వంకె జూస్తె.

నియ్యి కష్టివాడి నియ్యంచమంటురు,
నిక్కు లేని మెదడు నెక్కిలేను!
బూటకాలు కట్టి బుదబుక్కి లేనాలు
దేనికండి పాడియ్యానికండి.

మూతిపల్లు యీనేనుత్యాల వనిమంట!
వల్లకాటిపలంట పిల్లకర్లు!
అస్థిపంజరమ్మ యిపరింకిబొమ్మంట
అంధజగతి దీనికడ్డమంద!

రెంటెరుహావునీరి, వాదని
యంటావ్! కోవ్వార్లపాటుయైనా నీకెం
దుంటావో లేదో, తెలియని
తంటాలివి తెలుసుకోర తమ్ముడ! వస్తా.

పెద్దవాళ్ళ వ్రాసిపెట్టారు గ్రంధాల్లో
నాటికాలమేరు నరులు కేరు
పనికిరావిచెత్త మనకొద్దుమనకొద్దు
దీన్ని నమ్మకుంటె దిగులుకూడె.

## హైదరాబాదు లేఖ

(7-వ పేజీ తరువు)

సంజీవరెడ్డిగారి హయాంలో జరుగుతున్న అక్రమాలను వివరించినందునను, హోం మంత్రి రంగారెడ్డిగారు తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాల గురించి వివరించినందునను, ఇతరత్రా జరుగుతున్న దుష్పరిపాలనను అరికట్టకపోతే, వచ్చే ఎన్నికలలో కమ్యూనిస్టుల విజయం తథ్యమని చెప్పినందునను, కాంగ్రెసు అధ్యక్షుడు హైదరాబాదు వస్తున్నారని కొందరు చెబుతూవుంటే; కాదు తనేదో అన్యాయాలు చేశాడో స్వయంగా వచ్చి చూసి పొమ్మని ఢేబర్ భాయిని సంజీవరెడ్డిగారే ఆహ్వానించారని మరికొందరు చెబుతున్నారు. ఏ కారణంచేతనైతేనేం కాంగ్రెసు అధ్యక్షుడు ఇక్కడికి వస్తున్నారు. ఈయన సమక్షంలో, తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్ష పదవికి కాంగ్రెసు అభ్యర్థిని తెలంగాణా కాంగ్రెసు శాసనసభ్యులు ఎన్నుకుంటారు. ఈ ప్రాంతంనుంచి ఉన్న మొత్తం 106 సభ్యులలో 63 రు కాంగ్రెసువాదులు, ఇంతేకాక ప్రస్తుత మంత్రివర్గంపై కల ఆరోపణలనుగూర్చికూడా కాంగ్రెసు అధ్యక్షుడు పరిశీలించవచ్చును. తగినబలాన్ని చేకూర్చుకో గలిగితే, ఎవరైనా పక్షంవారు విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రవేశపెట్టేటందుకు అనుమతిని కూడా కోరవచ్చును. (17-3-58)

—

## పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

### అశని పాతములు

విళంబి సంవత్సరారంభ సమయమున గ్రహస్థితి నిశ్చయిన చంద్రసమాగమ జలరాశి, కుజ సప్తమ సమాగమ జలరాశి గురు రాహు సమాగమ ఇట్టు లేకమున రాజకీయారి సర్వ సమస్యలయందు పిడుగువంటి భీషణం కలుగు

నట్లు గ్రహగతికి చెప్పతగియున్నది.

### మార్చి తిధులు

| | | |
|---|---|---|
| 22 శని | విదియ | పా 6—8 గం. వ. |
| 23 ఆది | తదియ | రా 7—52 గం. వ. |
| 24 సోమ | చవితి | రా 9—19 గం. వ. |
| 25 మంగళ | పంచమి | రా 10—26 గం. వ. |
| 26 బుధ | షష్ఠి | రా 11—8 గం. వ. |
| 27 గురు | సప్తమి | రా 11—41 గం. వ. |
| 28 శుక్ర | అష్టమి | రా 11—3 గం. వ. |

—

తోటపల్లి గూడూరు జాతీయ విస్తరణ సేవాకేంద్రంవారి అధ్వర్యమున

## మేళోత్సవములు

★

### మార్చి 29,30 తేదులందు పాపిరెడ్డిపాళెంలో

జరుగును. వ్యవసాయ, పశు, పారిశ్రామిక వస్తుప్రదర్శనములు; ఆటలు, నాటక, వైజ్ఞానిక పోటీలు జరుగును. బహుమతులు నివ్వబడును. ఫ్లాకు గ్రామములలోని వారుమాత్రమే పోటీలలో పాల్గొనవలెను.

—మేళాకమిటీ
పాపిరెడ్డిపాళెం.

## ప్రకటన

నెల్లూరు పెద్దబజారుకాపురస్తుడు కొమ్మల గడ్డ వెంకటసుబ్బయ్య తన తాలూకు పెద్ద బజారులోని యింటినిన్నీ, పెనుబర్తిలోని భూమినిన్నీ. తనతదనంతరం నా మైనరు కుమారులైన కాకుమాని శ్రీనివాసులు, ఆ వెంకటేశ్వర్లుగార్లకు చెందులాగున తే 6–1–58 దిన వీలునామాను వ్రాయించియిచ్చి చనిపోయినాడు. సదరు ఆస్తులు యితరులు యెవ్వరైన విక్రయించేటందుల కారివల్ల కొనకూడదనిన్నీ యితరులకు హక్కు లేదనిన్నీ తెలుపవమైనది.

—కాకుమాని వెంకయ్య.

## గద్య నిర్మాతలు

(6 వ పేజీ తరువాయి)

గద్యరచితకు ఆరంభ దారులు వేసినది ఆయనే. ఆయన శైలి అనన్య సాధ్యమైనది. రచనా చతురతకు సామెతలు వాడుతూ, రసాను గుణములకు పాత్రోచిత పదములను వాడెను.

ఆయనకు నన్నయయందు మక్కువ ఎక్కువ. నన్నయ, గద్యములందువలెనే ఈయనగద్యమునందు అక్షరరమ్యత అధికము.

ఒక శతాబ్దంనుండి పాఠ్యగ్రంథంగావుండే భాగ్యం దానికి లభించింది.

చిన్నయసూరిని అనుకరిస్తూ నీతి చంద్రిక లోని ఉత్తరార్ధమును పూరించెను.

కొక్కొండ వెంకటరత్నంగారు విగ్రహమును పూరించిరికాని, సూరివలె హృద్యమగు గద్యమును వ్రాయజాలరైరి.

### వీరేశలింగం

వీరేశలింగంగారు ఆధునిక ఆంధ్రపిత. ఆయన సాహిత్యమునందును, సంఘమునందును, కొన్ని ప్రాచీనదారులను మూసి, నూతన మార్గములను ఏర్పరచిన యుగ పురుషుడు.

ఆయన సంస్కర్త. తన్నుతాను దిద్దుకొనుటే గాక, సాహిత్యమును, సంఘమును పరిదిద్దిన మహానుభావుడు.

ఈనాడు వచన రచన ఇంతవృద్ధి గాంచుటకు ఆయనే మూలపురుషుడు. ఆయనగద్య తిక్కనే కాదు, గద్యయుగ నిర్మాత. ఆంగ్ల సాహిత్యములోని గద్య వైవిధ్యాన్ని గాంచి ముగ్ధుడై, ప్రహసనము, వ్యాసము, శాస్త్రము, చరిత్ర, జీవితచరిత్ర, నవల, స్వీయచరిత్ర, మొదలగు ఆధునికాంధ్ర వచన ప్రక్రియల నన్నిటికిని ఆయనే మార్గదర్శి.

ఆయన తన రచనలద్వారా, జనసామాన్యములో విజ్ఞానం వ్యాపింపచేసి ఆంధ్రజాతి అభ్యుదయానికై సర్వస్వము అర్పించిన దేశభక్తుడు.

ఆయన గద్యము సరళమై, సర్వజన సులభమై, గణ్యతగాంచినది.

ఆయనశైలి, ఆ నాటి రచయితలకు అనుసరణీయమైనది.

### చిలకమర్తి లక్ష్మీనరసింహం

ఆధునికాంధ్ర వాఙ్మయ నిర్మాతలలో, లక్ష్మీనరసింహంగారు ముఖ్యంగా పేర్కొనతగినవారు. వీరేశలింగంగారికి సహచరుడై, అనుచరుడై ఆంధ్ర సారస్వత పునరుద్ధరణకు, ఆయన ప్రారంభించిన అన్ని రంగములందును, కృషిచేసి ఆంధ్రభాషకు, అపూర్వమైన పెంపు సొంపులుకూర్చిన మహాభాగుడు లక్ష్మీనరసింహంగారు.

వీరేశలింగంగారు ప్రారంభించిన గద్య రచనాప్రక్రియ లన్నిటినీ వీరు రసోచితముగా రచించిరి.

వీరేశలింగంగారి రచన సారళ్యమైనది. వీరిది సౌకుమార్యమైనది. హృద్యమైన గద్యము వ్రాయుటలో వీరు నిపుణులు.

### పానుగంటి లక్ష్మీనరసింహం

వచన వాఙ్మయాభివృద్ధికి కృషిచేసిన వారిలో పానుగంటివారు ప్రముఖులు. ఆయనసాక్షి సంపుటాలు చదవని ఆంధ్రులుండరు.

'సాక్షి' ఆంగ్లములోని స్పెక్టేటర్ ను అనుసరించి ఆరంభమైనది. ఆంధ్రజాతికి 'సాక్షి' ఒక ఉజ్వలవిజ్ఞానదీపం. మన సంఘమును, సాహిత్యమును, ఎత్తిపొడుచుచు, సంస్కరింప చూచిన మహాగ్రంథము సాక్షి.

పానుగంటివారు శబ్దవైచిత్రి వలచిన కవులు. ఆంధ్రవచనరచనలో వీరిదొక విశిష్ట మార్గము. వీరు వీరగ్రాంథిక వాదులే. కాని, వీరి ప్రతిపదం, పరిహాసగర్భితం.

చెప్పిందే మార్చిమార్చి భంగ్యంతరముగా చెప్పుట వీరి విశిష్టత.

వీరేశలింగంగారి హాస్యం గిల్లి బాధించేదని, చిలకమర్తివారి హాస్యం గిలిగింతలు పెట్టించేదని, పానుగంటివారి హాస్యం పరుషమని ఒక అభిప్రాయం లేకపోలేదు. అయినప్పటికి వీరందరు మనకు ఆదరణీయులే.

### వెంకటపార్వతీశ్వర కవులు

వీరి 'ఏకాంతసేవ' ఆంధ్రసాహిత్యంలో ప్రాముఖ్యమైనది.

వీరు 'ఆంధ్రప్రచారిణీ గ్రంథమాల' ద్వారా పెక్కు నవలలు ప్రకటించి, నవలా యుగ నిర్మాతలైరి. వీరిశైలి సహజసుందరమైనది. బెంగాలీ నవలలు అధికంగా గ్రాంథికంలో అనువదించి ఆంధ్రపాఠక హృదయాన్ని చూరగొన్నవారు.

### నాగపూడి కుప్పుస్వామయ్య

వీరు మద్రాసునందు ఆనంద ముద్రాక్షరశాల నెలకొల్పి గొప్ప సాహిత్యసేవ ఒనర్చిరి. ప్రాచీన గ్రంథములను ప్రకటించుచు, ఆంగ్ల పద్ధతి ననుసరించి ఆంధ్రమును, మృదుమధురమగు ఉపోద్ఘాతములు వ్రాసిన ప్రముఖులు వీరు.

'భారతసారము' 'భోజరాజీయము' మొదలగు గద్య గ్రంథములు రచించి గణ్యతగాంచారు. వీరిది గ్రాంథికశైలి. కాని చాలా హృద్యమైన గద్యము.

### తంజనగరం తేవప్పెరుమాళయ్య

ఆనంద ముద్రాక్షరశాలయందు వీరు కృషి చేయుచు, గొప్ప సాహిత్యసేవ చేసిరి. వసుచరిత్రాది కావ్యములకు వ్యాఖ్యానములు వ్రాయుటేగాక, మనకు ముఖ్యమైన భారత భాగవత రామాయణములను చక్కని గద్యంలో రచించి వీరు అశేష యశస్సును గాంచారు.

మృదుమధురమగు వచనరచన వీరి సొమ్మంటే అతిశయోక్తికాదు.

### మధిర సుబ్బన్నదీక్షితులు

ఆంధ్ర పాఠకులోకాన్ని ఆనాడునుండి ఈనాడువరకు ఆకట్టిన మహారచయిత మధిరవారు. వారి కాశీమజిలీలు చదవని ఆంధ్రుండడు.

### గిడుగు రామమూర్తి

వ్యావహారిక భాషావాదానికి మూలపురుషుడు గిడుగువారు. గ్రాంథికవాదుల నందరని తన ప్రతిభావిశేషముచే దిగ్భ్రాంతులను చేసి సర్వజనోపయుక్తమగు శిష్టవ్యావహారిక రచనకు పునాదులు వేసిన పుణ్యపురుషుడు. వ్యావహారిక భాషావుద్యమానికి మూలపురుషుడై తన జీవితములోనే తన ఉద్యమం విజయం తథ్యారా గాంచిన మహనీయుడు. ఈ మహానుభావుని గురించి ఎంతచెప్పినా తక్కువే.

### గురజాడ అప్పారావు

గిడుగువారి ఉద్యమానికి అండగా నిలిచి, ఆయన లక్ష్యానికి లక్షణముగా వ్యావహారిక భాషారచన చేసిన మహారచయిత.

ఆయన 'ముత్యాలసరాలు' 'కన్యాశుల్కం' కాంచని వారుండరు.

### తాపీ ధర్మారావు

తాపీవారు మొట్టమొదట గ్రాంథికవాదులైనా, గురజాడవారి వాదనాసరళి గ్రహించి పత్రికా ప్రపంచంలో ప్రథమంగా వ్యావహారిక భాషారచన చేసిన అభ్యుదయవాదులు.

వారి 'కొత్తపాళీ' అందరూ కొనతగినది. తెనుగులో రచనల చేయుటం ఆయనకే తెలును సుమా!

### ముట్నూరి కృష్ణారావు

కృష్ణరావుగారు అంటే 'కృష్ణాపత్రిక' కృష్ణాపత్రిక అంటే కృష్ణరావుగారు. ఆంధ్ర సంస్కృతీ సాహిత్యాల సుసంపన్నం చేసిన పత్రిక అది. న్యూస్ పేపరు కాదు. అది వ్యూస్ పేపరు - కృష్ణాపత్రిక.

వీరేశలింగంగారి తర్వాత కృష్ణారావుగారి లేఖినియే ప్రజలలో మార్పు తెచ్చినది.

ఆయన వ్యాసాలు ఎంత హృద్యములో అంత గాంభీర్యములు. సుసంపన్నమైన వ్యాసరచనకు ఆయన మూలపురుషుడు. గద్యవికాసమునకు ఆ పత్రిక ఎంతో తోడ్పడినది.

### కాశీనాథుని నాగేశ్వరరావు

నాగేశ్వరరావుగారు దేశోద్ధారకుడుగా, విశ్వదాతగా విఖ్యాతి గాంచారు. ఆయన సంఘానికి సాహిత్యానికి చేసిన సేవ అపారం. ఆంధ్రపత్రిక, భారతి మొదలగు పత్రికలను స్థాపించి ఆంధ్ర సాహిత్యాన్ని సంఘాన్ని లేతోపంత మొనర్చిన మహాభాగుడు.

ఈ గారి పంచికలు ప్రకటించి ఎంతో ఉత్తేజం కలిగించారు. ఆంధ్రపత్రిక తన నామాన్ని సార్థకం చేసుకొన్నది.

పంతులుగారి గద్యం సరళమైనది.

ఎందరో మహానుభావులు అందరికీ వందనములు.

---

## మయూరః

(12వ పేజీ తరువాయి)

పార్వతి:— వసురహితేన శ్రీదాధిపతా సహాదృతేన జిహ్రేషి.

తా॥ ఏమి ఆట ఇది. ఋణమంచుటకు ధనములేని ప్రభువులుమీరు. సిగ్గైనలేదా!

శివుడు:— కింపముఖిన్నమతోఽద్య మానస రామరాజ ఏవపశ్యపురః

తా॥ పసువులు—పాములతో నీకేమిపని, అల్లదిగో చూడుము సురాసురశిట్లు నమస్కరించుచున్నారో:

పార్వతి:— చంద్రగ్రహణేన వినా నాఽస్మి రమే కిం ప్రవర్తయసీవం

ఆ చంద్రుని పణముంచి గెలువకున్న నాకు సంతోషముండదు. ఎందుకిట్లు చేసెదరు.

శివుడు:— దైన్యయదిరుచితం ఇదం నంది స్నాహూయతాం రాహుః

ఓ నందీ! (చంద్రగ్రహణము కొఱకై) రాహువు పిలిచిరమ్ము. దేవికి చంద్రగ్రహణము వినోదమిచ్చునట.

పార్వతి:— హా! రాహోరతిదంష్ట్రా భయాకృతే నికట స్థితేరతిః కప్య॥

అయ్యో! కోరలుకల్గి భయపడును రాహు ఉన్నచో రతి యెట్లు?

శివుడు:— యదిచేచ్ఛసి సంత్యక్తః సంప్రతి ఇవైవమహారాహుః

నా పాములదండ, నీ కిష్టములేనిచో, తీసివైచెదను. (రాహువు పామనియు కలదు.)

ఇప్పటికి దేవికి కోపము హెచ్చినది.

పార్వతి:— ఆరోపయసీమూర్ధా కింనాఽహం అభిజ్ఞాతిలత్యదంకప్య

తా॥ ఏమిట్లు మూర్ఖత్వమున వ్యంగ్యోక్తులు తీయుచున్నారు. మీ పాముల సరమును తెలియని మూర్ఖురాలనుగాను.

(త్వదంకమనగా, ఆభరణమని అర్థము)

శివుడు:— దివ్యం వర్షసహస్రం స్థితోఽత్ర యుక్తం అభిధాతుం

తా॥ ఏమి! నా అంకము నీకు తెలియదా? వేయి సంవత్సరములు నా యంకస్థవై యుండి, ఇట్లనగునా?

కవి హేళన మింతకన్న మించిపోవుట, ఆదిదంపతులయెడ అపచారమని ఆ కవి స్వల్పమున్నాడు.

ఇత్థం పశుపతి హేళలపాళన లీలాప్రయుక్త వక్రోక్తేః హస్తాపీతతరల తారకం అవనం అవ్యాద్ భవాన్యాః॥

తా॥ స్మితవదనయు, లోలితాక్షియునగు భవాని మీకు అభయమిచ్చుగాక!

ఈ లీలలో పశుపతి (భూతములను రక్షించువాడు) అత్మక్రీడా సమయమున వక్రోక్తి భావములాడుచుండెను.

ఈ మయూరకవి తన భావములను రంగులతో, మాటలను చిత్రించి, అద్భుతాకారముగా చిత్రవర్ణనల చేయగల కాళిదాసుకవి. మయూరునకు గోవత్సములగూర్చి చెప్పిన మృదుతమ మధురకవనము.

ఆ హత్యాఽఽహర్య మూర్ధ్నాదుగ్ధం
అను పిబతః ప్రస్నుతం మాతురూధః
కించిత్కుబ్జైక జానోరనవరతచలచ్చారు
పుచ్ఛస్య ధేనుః
ఉత్కర్ణం తర్ణకస్య ప్రియతనయ తయాదత్త
హుంకారమావ్యా
విస్రంసద్క్షీరధారాలవశబలముఖస్యాంగం
ఆతృప్తి లేఢి॥

తా॥ వత్సము ఆకలితో మాటిమాటికి తలతో పొడుగును చుమ్మచు స్రవించు పాలను త్రాగుచు, మోకాలి నొకదానినివంచి, చిన్ని తోకను ముదముతో ఆడించుచున్నప్పుడు; తల్లిధేనువు వాత్సల్యపూరితముగ, నిక్కబొడిచికొనిన చెవులుగల్గి త్రాగుపాలు ముక్కుల నుండి జారుచున్న తన దూడను, తన తృప్తి దీరునంతవరకు జిహ్వతో లేపనము చేయును.)

ప్రతిభావంతులగు కవులు మనపాలిటి కామధేనువులు. వారి కవనములే మనకు లభించు గోక్షీరములు. వారి వాత్సల్యముచే, మనము ఆ కవిత్వ క్షీరముల నాస్వాదించి, మనసంస్కార బలమును పోషించుకొని, మన సాంప్రదాయములను పదిలపరచుకొనవలసియున్నాము. మహాకవుల కందరికిని మనసోనమ స్సులు. ఇతిశమ్.

---


శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి

51, (మంటపాలు) ఆచారివీధి — నెల్లూరు

ఈ ఉగాది శుభసమయమున మా అభిమానులగు విద్యార్థులకును - ఉపాధ్యాయులకును - పురజనులకును మా శుభాకాంక్షలను - శుభాశీస్సులను తెల్పుచున్నాము.

8 సం॥ల ట్యుటోరియల్ కృషిగలది, 9.వ సం॥రం ప్రవేశింపగలిగినందులకును - గత అక్టోబరు S. S. L. C. పరీక్షలలో 45 రెగ్యులర్ విద్యార్థులలో 30 మంది కృతార్థులైనందులకును. ఆంధ్ర మెట్రిక్యులేషన్ పరీక్షలో 70% కృతార్థులై నందులకును - విద్యార్థుల ఉపాధ్యాయుల సహకారముతో నిర్విఘ్నముగ జ్ఞానయజ్ఞం జరిగినందులకును, ఇంకను అధిక విద్యాసేవకు ఎక్కువశక్తి నొసంగునటులను దేవుని ప్రార్థించుచున్నాము.

ఆంధ్ర-యూనివర్సిటీ. ఆంధ్ర మెట్రిక్, S. S. L. C. శ్రీ వెంకటేశ్వర మెట్రిక్ తరగతులకు, ప్రత్యేకమైన ఇంగ్లీషుశిక్షణకు, ఆంధ్ర-యూనివర్సిటి Telugu & Special Telugu తరగతులకు ఏప్రిల్ 9 తేది నుండి విద్యార్థులు చేరవచ్చును.

బాలికలకు ప్రత్యేక తరగతులు - హాస్టలువసతి గలదు.

వివరములకు:- డి. శ్రీనివాసరావు - ప్రిన్సిపాల్.

# జాంగలికః,-
# కవిః మయూరః

(5-వ పేజీ తరువాయి)

మయూర స్వసారం మానకలుషితాం ప్రసాదయితుం ప్రత్యక్షల కల్పితం:-

1) గతప్రాయా రాత్రిః కృశతనుశశీ శీర్యత ఇవ;

2) ప్రదీపోఽయం నిద్రావశం ఉపగతో ఘూర్ణిత ఇవ;

3) ప్రణామాంతో మానస్త్యజసి నతథాఽపి క్రుద్ధం అహో.

ఇతిపాదత్రయం పద్యం కృత్వా చరమ చరణ సంగతి కల్పయంస్తావ దేవపాపబ్యాం చక్రే। అత్రాంతరే ఘనస్తని తస్యైవ గంభీరస్య బాణకవి భావనస్య శ్రవణేన వివశాంతః కరణో మయూరకవిః స్వప్రతిభా ప్రవాహం నిరోధుం అశక్నువ న్తత్పూర్వేఽపేక్షితం సుసంగతం చతుర్థచరణం.

(4) "కుచప్రత్యాసత్త్యా హృదయ మపితే చండి కఠినమ్"

ఇతి ఏవంరూపం శ్రావితవాద ఇవ ముంద్రి మధురస్వరేణోదీరయామాస। తచ్ఛ్రుత్వా ప్రజ్ఞానముపస్థాస్నం బాణో లక్ష్యం ఇవాఽయం అపి బాణ కవిర్నిజ సాహిత్యాఽపవ్యర్థతా సమగ్రహాయ (ఇవ) లీలా పద్మనో స్ఫుటితి వినిర్గత్య ప్రాణాధికం ప్రియం సుహృద్వరం మయూరకవిం సమాజగామ। తతోఽప్యా బాణవనితా యారస భంగజనితమనః క్షోభ పత్యాః పాతివ్రత్య ప్రాభవేణాఽచిరా దస్య పాపరోగస్య సమూలం ఉన్మూల నాయ శతసంఖ్యాక హృద్యతమ పద్య ఘటిత కావ్యబంధేన భగవంతం భాస్కర దేవం స్తుత్వా తత్ప్రసాద మహిమ్నా ప్రనష్ట పాపరోగః కనకరుచిర గాత్రోఽయం మయూరకవిః సంబభూవేతి। ఏవం తాత్పర్యకః ఇతిహాసో మేరుతుంగాచార్య కృత ప్రబంధ చింతామణి – ఆదిగ్రంథే స్థితః – ఇతి.

(తా॥ మయూరునకు కుష్ఠరోగప్రాప్తికి కారణమీవిధముగ చెప్పబడినది. బాణకవి పత్ని మయూరినితో బుట్టువు. మయూరుడొకరాత్రి మృదుమధుర రసయుతమగు శ్లోక ములవ్రాసి బాణునకు చదివి వినిపింప బాణుని పదమునకు పోయెను. బాణుడారాత్రి ప్రణయ కలహమువలనంది, ప్రియురాలిని అనునయించుచుండెను. అతిపోష్యక పతి పత్నిపై అకారుణ్యమునే చూపెను. బాణుడు కినిసి అంత్యప్రార్థనముగ అతువుగా శ్లోకమొక్కటి ప్రారంభించెను.

(1) ఓ కృశమధ్యా! రాత్రి చాలగడచి నది. చంద్రుడును అస్తమించెను.

(2) దీపమును నిద్రపైకి వచ్చినట్లు మిణు కుమనుచున్నది.

(3) కోపము ప్రార్థనాంతమైనను, దర్ప ముతో అంగీకరింపకున్నావు.

ఈ మూడు పాదములే చెప్పకల్గి, నాల్గవ పాదము స్ఫురింపక చెప్పిన పాదములనే మరల మరల వచించుచుండెను. ఇట్టి బాణా వస్థనుచూచి, మయూరుడు కవిత్వాకండూతిచే ప్రేరితుడై నాల్గవపాదము నిట్లుపూరించెను.

(4) ఓ చండీ ఏమి! గట్టిగనుండు కుచ ప్రాంతమునందున్న నీ హృదయము కాఠి న్యము వీడకున్నది.

బాణుడీపలుకులు విని విడిచిన బాణము వలె వెలికివచ్చి, తనప్రియమిత్రుడగు మయూ రుని కలసికొనెను. అంత బాణపతి తన పతి వ్రతా మహిమచే, అవినీతిపరుడై రసభంగ మొనర్చిన మయూరుని "నీవు కుష్ఠరోగము ప్రాప్తించుగాక" యని శపించెను. (రోగ పీడితుడైనందున రాజసభకుబాహ్యుడయ్యెను.)

అంత మయూరుడు నిశ్చలభక్తితో భాస్క రుని తలంచి శతశ్లోకములతో కొనియాడి, దేవప్రసాదియై కనకరుచిర గాత్రుడయ్యెను.)

ఆ నూరు శ్లోకములును ఈనాటికిని పారాయణయోగ్యములు, ఉపాసింప తగినవి. ఫల ప్రదాయకములు. అందలి ప్రథమశ్లోకము.

జంభారాతీభ కుంభోద్భవం ఇవ దధాతః
సాంద్ర సిందూర రేణుం। రక్తాః సిక్తా ఇవౌ
ఘైరుదయగిరి తటీ ధాతు ధారాద్రవస్య
ఆయాంత్యాతుల్యకాలం కమలవనరుచేవాఽ
రుణా వో విభూత్యై। భూయాసు ర్భా
సయంతో భువనం అభినవా భానవో భాన
వీయాః,॥

(తా॥ జంభారి ఐరావత కుంభస్థలము నందుండు సిందూర రేణువులతో గూడిన వోయ మనట్లు ఒప్పినవియును,

ఉదయ పర్వత చరియలలోని గైరికాది ధాతువుల ద్రవముతో ఆర్ద్రితచే పెఱ్ఱనైనవో అన్నట్టుండు నట్టియు,

సమకాలమున వెంబడించెడి కమల వనపు కాంతిచే సిక్తమైనవో యున్నట్లుండు నవి యును నగు

సూర్యమయూఖములు మీకు శ్రీసంపద నొసంగు గాక.)

ఇట్లు మయూరుడు స్తుతించుతరి ఆ రవ ప్రద్యర చెప్పగనే, వినతరోగినై ప్రణ్ణకాంతు లతో వెలిసెను.

6-వ శ్లోకము.

శీర్ణఘ్రాణాంఘ్రి పాణీన్ వ్రణిభిః అపఘనైర్ఘుర్ఘ
రావ్యక్తఘోషాన్। దీర్ఘాఘ్రాతాన ఘౌఘైః
పునరపి ఘటయ త్యేక ఉల్లాఘయన్యః।
ఘర్మాంశోస్తస్య వోఽన్తర్ద్విగుణఘన ఘృణా
నిఘ్న నిర్విఘ్నవృత్తేర్। దత్తార్ఘాః సిద్ధసంఘై
ర్విదధతు ఘృణయః శీఘ్ర మంఘోవిఘాతమ్॥

(తా॥ పాపసమూహములచే వ్రణములచే తినిపోయిన శరీరము, ముక్కు పాదములు, హస్తములుకల్గి ఘర్ఘరమగు అవ్యక్తధ్వనులు చేసెడివారిని, మరల ఆరోగ్యయువయములచే కూర్చినట్టి ఉల్లసిలుని యొక్క రెట్టింపు దయా యుక్తమైన వృత్తిగలవాని యొక్క కిరణములు, సిద్ధసంఘంబు లొసంగిన అర్ఘ్యములను స్వీక రించి, మీ పాపముల శీఘ్రముగ శమింప చేయుగాక.)

101-వ శ్లోకమున ఫలశ్రుతి ఇట్లున్నది:-

శ్లో॥ శ్లోకాలోకస్యభూత్యై శతమితి రచితాః
శ్రీమయూరేణభక్త్యా యుక్తశ్చైతాన్ప ఠేద్యః
సకృదపి పురుషః సర్వపాపైర్విముక్తః।
ఆరోగ్యం సత్కవిత్వం మతిం అతులబలం
కాంతిం ఆయుః ప్రకర్షం। విద్యాం ఐశ్వర్యం
అర్థం సుతం అపి లభతే సోఽత్రసూర్య
ప్రసాదాత్॥

(తా॥ లోకహితార్థమై ప్రఖ్యాతుడైన మయూరునిచే భక్తితో నూరుశ్లోకములు రచింపబడినవి; మానవుడు భక్తిశ్రద్ధలతో నొకతూరి చదివిన పాపనాశమగును. సూర్య ప్రసాదమున ఆరోగ్యము, సత్కవిత్వము, బుద్ధికుశలత, బలాతిశయము, తేజస్సు, ఆయు స్సంపద, ఐశ్వర్యప్రాప్తి ధనమును బడయును)

## IV
## మయూరుని ప్రతిభ

మయూరుని రాజాస్థాన జీవితమునుగూర్చి, బల్లాలకవి, 16 వ శతాబ్దిలో రచించిన భోజ ప్రబంధమందుండు శ్లోకములిందు కొన్ని వివరింపబడును. ఈ భోజప్రబంధము కేవల కల్పనాకథయని ఆధునిక పరిశోధకుల గట్టినమ్మకము. రసపిపాసులగు సహృదయు లకు, చారిత్రక మీమాంస అనుల్లంఘనీయమని విశ్వసించి కతిపయ శ్లోకములిందు పూరించబ డినది.

(1) భోజుని రాజాస్థానమునకొకవాడు, కటివస్త్ర మాత్రుడై నొక విద్వాంసుడువచ్చెను. రాజు నామమేమనియడుగ ఆ అతిథి కొంచ మాలసించి తిన్న క్రీడాచంద్రుడని పిలతురని చెప్పెను. ఆ సభయందున్న కాళిదాసు, దీని కవిగూర్చి శ్లోకార్థముచెప్ప, శేషార్థమును మయూరుడిట్లు పూరించెను:-

కేవలం దారిద్ర్యనష్టే మహాత్మ న్యస్మిన్ లోకస్థిరం
యశః। ద్వైత్యైన్నిబద్ధాని కావ్యాని యే చ కాశ్యే
ప్రకీర్తితాః॥

(తా॥ కవిత్వ రాజ్యమున పేర్గాంచినవారి కవిత్వ సంపద స్థిరయశస్సు సంపాదించును. అట్టి కవులు గౌరవార్హులు.)

(2) శుకదేవుడను కవి దారిద్ర్యమునుభ వింపలేక భోజునికడకరుదెంచెను. అతనిగూర్చి మయూరుడు ప్రభువుతో:-

దేవ! తథాఽపి శుకస్య శేః:-

నాథా కిం కవి ప్రాగం రసికాః కవయశ్చ తే।
భోజ కిం నామ తే దానం శుకస్తుష్యతి
యేనసః।

తథాపి భవద్వారం ఆగతః శుకదేవః

పద్భ్యాయాం ఆశే తస్యైవః

తా॥ ఈ శుకదేవుని సన్మానించనిచో ఏమిసభ? ఏమి కవిత్వము? ఏమి రసికావతం సులు? రాజా ఎట్టి పారితోషికములనిచ్చి ఈ మహాకవిని తృప్తిపరతువు)

రాజు వెంటనే కవిని సన్మానించి, బంగారు పళ్లెరమున పద్మరాగమణులనింపి కవికిచ్చెను.

(3) మయూరునిపై భోజునకు ఆకారణ ముగ కినుక కల్గెను. ఆ వృత్తాంతమిట్లున్నది.

ఏకదా క్రీడోద్యానపాల ఆగత్యైకం ఇక్షు
దండం రాజ్ఞః
పురో ముమోచ। తం రాజా కరే గృహీత
వాన్। తతో
మయూర కవిర్నితాంతం పరిచయమువశాత్
ఆత్మని రాజ్ఞా
కృతాం అవజ్ఞాన్ మనసి నిధాయేక్షు
మిషేణాహ।

శ్లో॥ కాంతోఽసి నిత్యమధురోఽసి రసాకులోఽ
సి కించాఽసి పంచశర కార్ముకం అద్వితీయం
ఇక్షోతవాఽస్తి సకలం పరం ఏకం ఊనం
యత్సేవితో భజసి నీరసతాం క్రమేణ॥

రాజా కవిహృదయం జ్ఞాత్వా మయూరం
సమ్మానితవాన్

(తా॥ భోజరాజు నాహ్యాళి సలుపుచు రాజవనముచొచ్చెను. ఉద్యాన పాలకుడు చెఱుకు వింటినొకదానిని పెరికెను. దానిని రాజు చేతకీసికొనెను. ఆ ఇక్షుదండమును చూచి, పరిచ్ఛన్నుడైయున్న మయూరకవి అన్యాప దేశముగ నిట్లనెను. "ఓ ఇక్షుదండమా నీవెంత సుందరముగ, నిత్యమధురత నిచ్చుచు, రస పూరితమైయున్నావు. అంతియుగాక నీవు మన్మ థుని కోదండమువకదా? అన్నికళలు నీయందు న్నవి. కాని ఒక్కలోపముకలదు. అయ్యది:- నిన్ను సేవించుకొలది నిస్సారమగుదువు.)

భోజుడు ఈ శ్లోకమందలి నిగూఢమగు కవి హృదయమును గ్రహించి మయూరుని సత్కరించెను.

## V
## మయూరునివనిచెప్ప మఱికొన్ని శ్లోకములు

లాక్షణికులు మయూర కవనమును వక్రోక్తి అలంకారమున కుదాహరణముగ ఈ క్రింది శ్లోకహారమును పేర్కొని యున్నారు. ఇయ్యది ఉమామహేశ్వరుల సంవాదము. ఆది దంపతులు పాచికలాడు సమయమున, పతిని గేలిచేయుటకై దేవి పృచ్ఛించును. ఆ మాటలను, శివు అర్థముచేసికొని చమత్కా రముతో శివుడు ప్రత్యుత్తర మొసగును.

పార్వతి:- విజయో కుశలత్ర్యక్షో న క్రీడితుం
అహం ఆజేన సహాశక్తా;

తా॥ ఓ విజయా (వెలికత్తె) త్రినేత్రుడు అక్షక్రీడయందు కుశలుడు. నేను అతనితో పాచికలాడను.

శివుడు:- విజయే। కుశలోఽస్మి నతు
త్ర్యక్షో అక్షద్వయం ఇదం పాణౌ।

తా॥ ఓ విజయను పొందగలదానా, నేను కుశలుడనే, కాని నావద్ద అటకు వలసిన మూడు అక్షములు లేవు. నాపాణి (చేతులు) యందు రెండేయున్నవి.

పార్వతి. కిం మేమరోదకేన ప్రయాతు
యదిగణ పతిర్న లేఽభిమతః

తా॥ నాకేమిటికీ ఈ పాచికలయాట.

శివుడు: కః ప్రద్వేష్టి వినాయకం అహి
లోకః కిం నహానాసీ

తా॥ భూరి ఉదరముగల గణేశుడు అడ్డ మున్న, ఈ విఘ్నము నావినిని సంపిచేతును. – వినాయకః యనిన గరుత్మంతుడు – ఇతడు అహి - పాముల శైరి కావున మన వినాయకుని జేరు చేయడని తాత్పర్యము.

—తరువ 11వ పేజీలో


అందమంతా ఇందులోనే ఇమిడివున్నది

ఎవరమ్మా తయారుచేసినది?



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు

బంగారు - వెండి నగల వర్తకులు

చిన్నబజారు : : : నెల్లూరు

## పదకవితా పితామహుండు

(4 వ పేజీ తరువాయి)

అని నేటికీ వ్యవహారం.

దేశకవితారీతులకు ఆనాడు మన్నన మన్ననతక విద్వేషంతో, పాండిత్య ప్రకర్షతో నిండిన ఆనాటి పండితులు సంస్కృత వృత్తాలకే మెచ్చేవారుగాని దేశిఛందస్సులను పరిశు చేసేవారుకారు. పాల్కురికి సోమనాథుని వంటి మహాకవి కావ్యాన్ని అప్పటి పండితులు గుర్తించలేదంటే, సోమనాథుడు తొక్కిన త్రోవలో నడిచి, ఆయన పాదులను, నడి తారాలను సంగ్రహించుకున్న తిక్కనామాత్యుడు కూడ కవిస్తుతిలో ఆయనను స్మరించలేదంటే దేశకవితలపైగల ఈసడింపు ఎంత పేరుకొని ఉండేదో స్పష్టమాతుంది.

దేశివృత్తాలు మాత్రే ప్రధానమైనవిగనుక పాడడానికి అనువైనవి. అప్పటికి ఏ సంగీత శాస్త్ర పద్ధతినీ నడవనిపదాలు తెలుగుపాట వ్యాప్తిలో వుండేవి. వాటిని శాస్త్రపద్ధతిని మళ్ళించినవాడు అన్నమయ. తమిళ, కన్నడ, తెలుగు భాషల్లోకెల్ల ప్రాచీనమైన సంకీర్తనలు యీయనవే. సంకీర్తన శాస్త్రకారుడుకూడ ఈయనే. కనుకనే ఈయనను "పదకవితా పితామహుడు" అని, "సంకీర్తనాచార్యుడు" అని, "మాహకీర్తనాచార్యుడు" అని, అప్పటివారు తర్వాతివారు ప్రశంసించారు. ఈయనచెప్పిన 'సంకీర్తనలక్షణం' నేటికీ ప్రామాణికమైన శాస్త్రగ్రంథం. సుప్రసిద్ధిపొందిన ఈయన ఇతర రచనలు ద్విపద రామాయణం, వేంకటేశ్వర శతకం, సంస్కృతంలో వేంకటాచల మహాత్మ్యం మున్నగునవి.

అన్నమాచార్యుడు పదకవితకేకాక వ్యావహారిక భాషా ప్రచారానికికూడా ఆచార్యుడే. నేటి వ్యావహారిక భాషావాదానికి ఈయన 15-వ శతాబ్ది ప్రారంభంలో వజ్రపు రాళ్ళతో పునాది వేసినాడు. దేశకవితకు, ప్రజాసామాన్యానికి సన్నిహితత్వం వున్నప్పుడు వారి పలుకుబళ్ళు, సొకడలు దానిలో ప్రతిబింబించకమానవు. దీనిఫలితంగా పండిత మాత్రవేద్యమైన, సంస్కృత పద భూయిష్ఠమైన భాషకు భిన్నమైన సామాన్య ప్రజా భాష, పదసాహిత్యంలో స్థానమేర్పరచుకొన్నది. దేశకవితా రీతులలో యుగప్రవర్తకుడైన పాల్కురికి సోమనాథుడు సాహసించి ఎన్నో వ్యావహారిక రీతులను రచనలలో గుప్పించినాడు. వాటిని తర్వాత పండితులు ప్రామాణికాలు కావని ఎంత ఎలుగెత్తి చెప్పినా ఫలించలేదు. అయినా, సోమనాథుడు వ్యవహారభాషలోనే పూర్తిగా తన రచనలను సాగించలేకపోయాడు.

వైష్ణవమతం వ్యాపించినకొద్దీ ఎక్కువగా ఆకర్షితులయినవారు సామాన్య పరిశ్రమ హృదయులు. వారికి విశిష్టాద్వైత సిద్ధాంతాలు వారు వాడుకొనే భాషలో, మనమను వాటి ట్టు చెప్పాలి. అందువలన అన్నమాచార్యుని సంకీర్తనలన్నీ పశ్చిమాంధ్రదేశపు వాడుక భాషలోనే సాగినవి. ఎత్తుకొనేవారు, నగుతారే, పవ్వళించేవు, ఉండవయ్యా,పోవయ్యా, మనసయ్యావా, ఇందవయ్యా, పెట్టుకో, వచ్చనీ-పోయినీ,ఆడుతా, చేయరంటా, చల్లుతానె, వాస్తానె, పోతానె, మున్నగు క్రియారూపాలు, లోకవాడుక, దినదినకొత్తలువంటి నైరి సమాసాలు, జో అచ్యుతానంద అనటంలో సంధితో యడాగమానికిమారు వడాగమంతో జోవచ్యుతానంద,వీపూతువంటి వ్యాకరణ విశేషాలు ఈయన సంకీర్తనలలో తప్పులు తిప్పలుగా ప్రయుక్తం కావడం చూస్తే, అప్పటి వ్యవహారభాషా స్వరూపమూ, దాని జీగీ, బిగీ మనకు స్పష్టమవుతాయి. కనుక మనం అన్నమాచార్యుని వ్యవహార భాషా ప్రథమాచార్యునిగా పేర్కొనవచ్చు.

భాషలోనే యింత విశృంఖలుడైనప్పుడు అన్నమయ్య అనవసరమైన సంఘపుకట్టుబాట్లను సహిస్తాడా? వర్ణాశ్రమ ధర్మాలను నిరసించాడు. "ఏ కులజుడైననేమి? ఎవ్వడైననేమి? ఆకడనాతడే హరి నెరిగినవాడు" అన్నది ఈయన నిర్ణయం. 'విజాతులన్నియు వృథా వృథా అజామిళాదుల కదియేజాతి?' అని ఈయన ప్రశ్న. వైష్ణవులనగా ఇట్టివారనినిర్వచిస్తూ ఈయన పాడినపదం గాంధీజీకిప్రియమైన నరసింహదాసుని 'వైష్ణవజనతో తేనేకహియే' అన్న గుజరాతీ పదానికి అచ్చుగాకనిపిస్తుంది. దీనికి కారణం మహాత్ముల మనః పరిపాకమంతా ఒక్కస్థాయిదేగనుక.

అన్నమాచార్యుని సాహిత్యం తరచిచూస్తే నిఘంటువులకెక్కని కొన్ని తెలుపదాలు మనకు లభిస్తాయి. ఈపనికి ఆంధ్ర పండితులోకం పూనుకోవాలి. శ్రీ వేటూరి ఆనందమూర్తిగారు అన్నమాచార్యుని సాహిత్యాన్ని పరిశీలించే ఒక ఉద్గ్రంథం రచిస్తున్నారు. దీనివల్ల ఆంధ్రులకు పెక్కు అపూర్వ విషయాలు తెలియగలవని ఆశిస్తున్నాను.

కీర్తనల మట్లుకూడ అప్పటికీ ఇప్పటికీ ఎంతో మారాయి. అప్పటి రాగాలలో కొన్ని వ్యవహార భ్రష్టమయాయి. కనుక ఇప్పటి గాయకులకు తెలియవు. వాటిని పునరుద్ధరించి, స్వరపరచి, ప్రజారంజనకం చేయడానికి తిరుపతి వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధన సంస్థవారు శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారిని నియమించారు. వారు పెక్కుపదాలను స్వరపరచారు. తక్కినపదాల స్వరపరచడం కూడా వారు కొనసాగించి, ఆంధ్రప్రజల కృతజ్ఞతకు పాత్రులుకాగలరని విశ్వసిస్తున్నాను.

———

### గూడూరు డి॥ ము॥ కోర్టులో

O. S 166 of 55. E. P. 473 of 56.

ముప్పాళ్ళ రామరాజా —వాది-D. H. R.

యాకసిరి కేశవులు —ప్రతివాది-J. D.

పై నెంబరు డిక్రీ బాకీకిగాను ప్రతివాదికి హక్కు అనుభవముగల నెల్లూరు డిస్ట్రిక్టు వెంకటగిరి సబ్ రిజిస్ట్రరులో చేరిన అరిమానుపాడు గ్రామములో యిల్లు - ఖాళీస్థలము 24-3-1958 తేది పగలు 10 గంటలనుండి సా. 5 గంటలవరకు యేలము వేయబడును.

—: ఆస్తివివరం :—

[తూ-ద] కోనల్ల బుగ్గయ్య యిండ్లు ఖాళీ స్థలము [ప] ముప్పాళ్ల చినసరపరాజా దొడ్డి, ఖాళీస్థలం కొంతవరకు - ముప్పాళ్ళ కొత్తపరాజాగారి నరసరాజాగారి ఖాళీస్థలము కొంతవరకు [ఉ] రాజవీధి. యీ హద్దులలో షుమారు 14 అంకణములు స్థలమున్ను సదరు స్థలములో వుండు రెండుదూలములుగల పూరియిండ్లు రెండున్ను, యిండ్లకు అమర్చియుండు తలుపు, ద్వారబంధనము సహా. సర్కారు పాట రూ. 400/- లు.

—మామిడిపూడి దశరథరామయ్య,
అడ్వొకేటు - గూడూరు.

### గూడూరు డి. ము. కోర్టులో

I. A. No. 12 of 58

S. C. S. No. 269 of 57

పంగిటి శివయ్య వగైరా —వాది

యిప్పగుంట బాలసుబ్రహ్మణ్యం —ప్రతివాది

పైదావాలో వాదులు ప్రతివాదిపై దావా దాఖలుచేసియున్నారు. సదరుదావా 26-3-58 తేది వాయిదా వేయబడియున్నది ఆక్షేపణలు యున్నయెడల పై తేది పుదయం 10 గంటలకు పై కోర్టులో దాఖలు చేసుకోవలయును.

—సి. శ్రీకంఠం, వాదిఅడ్వొకేటు.


ఆంధ్రాబ్యాంకు లిమిటెడ్

(స్థాపితము : : 1923)

హెడ్డాఫీసు - మచిలీపట్నము

మన జాతీయ ప్రజాభిలాషా విజయమునకు - మన పొదుపు ఎంతేని అవసరము.

మా బ్యాంకు మూడు సంవత్సరముల క్యాషు సర్టిఫికెట్లలో దాచిన డబ్బుకు చక్కని వడ్డీ గిట్టుబాటు అగును.

ఇప్పుడు దాచిన ప్రతి రూ. 88/- లకు మూడు సంవత్సరముల అనంతరము రూ. 100/- లు యివ్వబడును.

4½ శాతము సాధారణవడ్డీ గిట్టును.

వివరములు:- మీకు దగ్గరలోవున్న ఏ ఆఫీసులోనైనను విచారించవచ్చును.

తుంపూడి రంగనాథభగవత్,
బి. ఏ., బి. యల్.,
జాయింటు జనరల్ మేనేజరు.



పసిరికలు -

- కామెర్లు

భయపడవనిలేదు

★

డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.


### కావలి డి॥ ము॥ కోర్టులో

స్మాల్ నెం. 578/54. ఇ. పి. నెం. 352/57.

వడియార యాదయ్య - సాకిన - బొడ్డువారిపాళెం (దక్షిణ హరిజనవాడ) - కోవూరు తాలూకా ... —వాది.

కడుముల అక్కులయ్య - బొడ్డువారిపాళెం (దక్షిణహరిజనవాడ - కోవూరు తాలూకా. ... —2-వ ప్రతివాది.

యీ క్రింది పట్టి దాఖలా 1-వ ప్రతివాది తాలూకు స్థిరాస్తిని 3-4-1958 తేది పైకోర్టు యెదుట యేలము వేయబడును.

ఆస్తిపట్టి:-(1) నెల్లూరు రిజిస్ట్రేషను డిస్ట్రిక్టు యిలాకా కోవూరు సబ్ రిజిస్ట్రరులో చేరిన కోవూరు తా॥ గండవరం గ్రామములో 1-వ ప్రతివాది తా॥ కోరుమాగాణి సర్వే నెం 141/1 య 2-18 ట్లు శిస్తు రూ. 13-10-0 లు గల భూమిలో 1-వ ప్రతివాదికి హక్కుగల య 1-9 ట్లకు హద్దులు:- [తూ] కడుముల చెంచమ్మ భూమి [ద] వడియార నూకమ్మ భూమి [ప] పోకూరు కామమ్మభూమి [ఉ] కాలువ. యీ హద్దులలోని య 1-9 ట్లు పాట రూ. 3000/- లు (2) నెం 193 వ పట్టా కోరుమాగాణి సర్వే 141-2-1 వ య 1-41 సెంట్లు శిస్తు రూ. 8-13-0 లు గల భూమిలో 2-3 ప్రతివాదుల హక్కు సగంగాక 1-వ ప్రతివాదికి హక్కుగల సమిష్టిన సగము య 0-70½ ట్లు. పాట రూ. 2000/- లు.

—యం. వెంకటనారాయణయ్య-వాదిప్లీడరు.

### కావలి డి॥ ము॥ కోర్టులో

చినఅన్నలూరు P. C. 16 of 1952.

అంకెవపల్లి అక్కమ్మ —వాది.

కండుల యర్రకొండయ్య —ప్రతివాది.

యీ క్రింద వమూదైన ఆస్తి 24-3-1958 తేదిన యీ కోర్టులో యేలము వేయబడును.

నెల్లూరు డి. డి. కావలి స. రి. లో చేరిన చినఅన్నలూరు గ్రామంలో నెం 588 వ పట్టా సర్వే నెం 1076/3 వ, య 1-12 ట్లు మెట్ట భూమి. యిందుకు పానుడల ఆర్యే బావిలో వున్న ప్రతివాదికి సమిష్టిన య 0-28 ట్లు. క్రియం రూ.

—వి. కుందశేఖరం - వాది ప్లీడరు.


అన్నిరకాలపుస్తకాలు,పత్రికలకు

జనతాబుక్‌స్టాల్

బస్టాండ్

గూడూరు - నెల్లూరు



పిఠాపురం కర్మగారి

తేలుమందు (రిజిస్టర్డు)

15 నిమిషములలో గుణము -

24 బిళ్లల సీసా రు. 1-50. ఖర్చులు వేరు.

తేలుమందుడిపో - తణుకు.

పశ్చిమ గోదావరిజిల్లా.


### గూడూరు డి॥ ము॥ కోర్టులో

KAVALI S. C. S. No. 132 of 1956.

E. P. No. 90 of 1957.

యస్. సుబ్బరాయుడు —వాది.

యం. వెంకటసుబ్బయ్య —ప్రతివాది.

యీ నెంబరు ప్రతివాది తా॥ వెంకటగిరి గ్రామంలోని యీ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని 24-3-1958 తేదిన పగలు 12 గంటలు మొదలు సా॥ 5 గంటల వరకు పై కోర్టువారి ఆవరణంలో కోర్టువారివలన బహిరంగముగా యేలము వేయబడును.

షెడ్యూలు:- వెంకటగిరి టవును నెం 7 వ వార్డు, డోర్ నెం 14 వ మిద్దెయిల్లు - ఖాళీ స్థలమునకు హద్దులు:- [తూ] కొలాజ పేట నరసింహం యిల్లు [ద] కామిశెట్టి సుబ్బరామయ్య యిల్లు [ప] రాజవీధి [ఉ] గజ్జల రామయ్య యిల్లు. యీ హద్దులలోని మిద్దెకట్టుబడి 30 అంకణములు, పెంకుటిల్లు 5 అంకణములు, ఇందులోని కావిసహా. ప్రతివాది వగైరాలు అవ్వా పోలయ్య వగైరాలకు వ్రాయించి ఇచ్చిన స్వాధీన ఆడుమానముల బాకీకిలోబడి సర్కారుపాట రూ. 1000/- లు.

—సి. రామారావు - వాది అడ్వొకేటు.

### కడప అడిషనల్ జిల్లా కోర్టులో

O. P. No. 100 of 1957.

కుప్పా కొండారెడ్డి - బిక్కయపల్లె - సిద్ధవటం తాలూకా —పిటిషనరు.

కుప్పా నరసమ్మ, తండ్రిపేరు బోయిళ్ళ పెద్దిరెడ్డి - పేరుభొట్లపల్లె గ్రామం - రాపూరు తాలూకా - నెల్లూరుజిల్లా—రెస్పాండెంటు

రెస్పాండెంటు కుప్పా నరసమ్మకు తెలియజేయడం ఏమనగా:- యీ పిటిషనరుతో నీకు గల వివాహమును రద్దుచేసి Judicial Seperation కు డిక్రీ ఇప్పించమని పిటిషనరు యీ కోర్టులో మనవి దాఖలు చేసియున్నారు. గనుక అందుకు నీకు ఏదైనా ఆక్షేపణలున్న యెడల యీ కోర్టుయెదుట 8-4-1958 తేదిన హాజరై తెలుపుకోవలయును.

—వి. వి. శేషాచార్లు-పిటిషనరు వకీలు.

### తణుకు డి॥ ము॥ కోర్టులో

O. S. 321 of 57 I. A 1146 of 57.

మాదుగుల నూకరామస్వామి —వాది.

(2) శ్రీ రాజా కాకర్లపూడి సత్యనారాయణ విజయరామగజపతిరాజా —ప్రతివాది.

వానితరఫు ప్రకటన:- పై నెంబరు దావా లోనున్న O. 1, R. 8 (1) C. P. C. ప్రకారం దాఖలు చేసిన representative Capacity లో పిటిషనుపైన 2-వ ప్రతివాదికి ఎన్ని హక్కు నమస్తు చేసి నా తప్పించుకోమనుచున్నందున యీ ప్రకటన చూచుకొని 26-3-1958 తేది పగలు 10 గం॥కు పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలున్నచో తెలుపుకోవలెను.

—యస్. సుబ్రహ్మణ్యం - వాది వకీలు.

# కంచే చేను మేస్తున్నదే!

(3వ పేజీ తరువాయి)

## కాంగ్రెసు సోషలిజము

తెముకుగల ఆస్తిపాస్తులను ట్రస్టీ హోదాలోనే అనుభవించవలెనని మహాత్ముడు ఎన్ని పర్యాయములు బోధించినప్పటికి కాంగ్రెసు సోషలిజము అర్థంలేని మాటగానే ఉండెను. రష్యా నాయకులను ఇండియాకు ఆహ్వానించినప్పటి నుండి ఇందుకు క్రొత్త అర్థమేర్పడి మద్రాసు, గౌహతి తీర్మానముల అనంతరము ప్రత్యేక విలువకూడా ఏర్పడినదనవచ్చు. సోషలిజాన్ని అమలు జరుపడానికి పూనుకొన్న కాంగ్రెసు సభ్యులు, కాంగ్రెసు ప్రభుత్వాలు ఎంతవరకు ఈ బాధ్యతను నిర్వహించగలవో ప్రథమ కబళం కాబోయే ఆంధ్రప్రదేశభూమి పరిమితి నిర్ణయపట్టమే నిర్ణయించగలదు. కవిత్వం మొదలు కాయకష్టంవరకు అన్ని శాఖల్లో సోషలిజము ఒక్క త్రొక్కులోనే పడుండియుండేదని, అన్ని వైపులా ప్రసరించి దేశమంతటా విస్తరించి ఒక్కుమ్మడిగా జనాన్ని ఆకర్షింపగల్గినప్పుడే సోషలిస్టు వాతావరణము ఏర్పడి నిరోధ శక్తులను లొంగదీయగల్గునదే వారానికి అర్థం లేకపోలేదు. ఇటువంటి పలహాలు (సోషలిజమువంటి) హస్తిమాపురాన్నుండే వస్తున్నప్పటికి వాటికి దోహదం ఇయ్యడంలో కాని, మార్పులు కూర్పులు, టిప్పణాలు అందివ్వడంలోగాని స్థానిక కాంగ్రెసు పీఠాలకు ఎట్టి శ్రద్ధ, తెలివి, దూరదృష్టి లేనందువల్ల కృష్ణమాచారికూడ తాను సోషలిస్టునని చెప్పుకున్నాడు. మండల కాంగ్రెసు సంఘాలు శివచ్ఛావాలు కాక, మంత్రులు రైళ్ళు దిగినపుడు, ఎక్కినపుడు పూలమాల లర్పించడంతో తృప్తి చెందక, అగ్రనాయకులకు చేదోడు వాదోడుగా ఉండగల్గితే కాంగ్రెసు బంగారు పడి వన్నెలతో ప్రకాశించియుండేది. ఇక మిగిలింది గతజల సేతుబంధనమే. కాకుంటే ఇంద్రజిత్తులవలె ఇంద్రజాలపు 'ప్రణాహోరాటా'లను తెలవని తెలంపుగా ఎప్పుడంటే అప్పుడు సాగిస్తూ కాంగ్రెసుశాఖకు బందాలు తెగిలిస్తుండే కమ్యూనిస్టుల యెత్తులకు పైయెత్తులు వేయలేకపోయినా కదకు వాటిని అర్థం చేసుకోగల తెలివితేటలున్నాయా మనం ఉన్నట్టు చెప్పబడే కాంగ్రెసు కార్యకర్తలకు?

## నిర్మాణ కార్యక్రమాలు

కాంగ్రెసు తలపెట్టిన నిర్మాణాత్మక కార్యకలాపాలన్ని నిర్మాణాత్మకంగా మారిపోడానికిమూలకారణాలు లేకపోలేదు. మద్యనిషేధము లోనగు గాంధేయప్రణాళికలంటే నేటి నాయకులలో చాలామందికి మొదటినుండి నమ్మకం లేకపోవడం, ఒకప్పుడు వుండినా గాంధిగారి అనంతరము మనస్సు మారిపోవడం, పిరిచే నడుపబడు ప్రభుత్వాలకు కొలికిపూసలై మంచుటకు తేల్చుటకు మూలకారకులైన గాంధిగారినికూడ పిచ్చివానిక్రింద కట్టగట్టిన ఐ. సి. ఎస్. ఉద్యోగులమాటకు కాంగ్రెసు పరిపాలనలోకూడ తిరుగులేకపోవడం ఈ కార్యకలాపాల్ని హీనపాల్జేసినవి. మద్యనిషేధము, రైసుమిల్లుల పైసెన్సుల సందర్భములో చేయబడిన తారుమారు పుత్తరువులు ఇందుకు నిదర్శనము. భారీ పరిశ్రమల పైన ఇండియా ప్రభుత్వానికున్న మోజు కుటీరపరిశ్రమలపై లేకపోవడం, వినోబా వంటి గాంధేయప్రణాళికా నాయకుని సలహాలు ఇండియా ప్రభుత్వం చెవినికూడ పెట్టకపోవడం, ఇట్టి అనేక సందర్భాలలో గాంధీతత్వవాదులకు, నేటి రాజకీయ నాయకులకు తీవ్రభేదాలు ఉదయించడం చింతనీయము. మామూలు ప్రజలను ముల్లుకర్రతో తప్ప మరోవిధంగా హెచ్చరించి యెరుగని పైనూపు విశ్వర్యపు పిల్లకాకులా ప్రజాహృదయాల్ని కనిపెట్టగలిగేది?

## అద్దంలో కనపడుతున్న అరాచక చిహ్నములు

సఫ్దర్‌గంజి మొదలు సికింద్రాబాదువరకు కించిత్తైనా బాధ్యతెరుగని అరాచకపు పటాలాలు వీరటాట్టహాసాలు చేస్తూ ప్రతిదినము ఏదోఒక ఆందోళనకు ఎదురుచూస్తూ ఏదో ఒక పాలికేకను నోటబట్టుకొని చిందులు త్రొక్కుతూ వున్నవి లేనివి లేనిపోని వాగుతూ ఏదోఒక గుంపును వెంబడి వేసుకొని పోతుండడం నేటి జవాబుదారిలేని కల్లోలిత రాజకీయ పరిస్థితుల పంథా. ఈ విధంగా కొందరు చేనేతవారిని, మరికొందరు గీతవారిని, వేరొకకొందరు అమ్మకపుపన్ను రద్దువాదుల వారిని, ఇంకాకొందరు పన్నులన్ని తుడిచివేసి అన్ని ప్రాజెక్టులను ఈక్షణమే అమలు జరుపమనేవారిని, ప్రత్యేక తెలివితేటలుగల మరికొందరు దినమున కొక రైలుపంతున పడగొట్టుతుండే ఎదతెగని సమ్మెలవారిని, భారీ రొమ్ముత్తున రథాన్ని పోనీయలేని మరికొందరు పాకీవారిని, ప్రెస్సువారిని, పేట్లుతుడిపేవారిని సమీకరించుకొని పదిసీట్లు వాలంగపూలదండలకు కక్కుర్తిపడడం దైనికచర్యగా దిగిపోయినది. కమ్యూనిస్టు పథమంగా మనకు అందిచ్చిన యీ సంచితాన్ని సంకుచిత స్వార్థపరులైన కొందరు క్షుద్ర కాంగ్రెసు నాయకులుకూడ అనుసరించుట గర్హ్యనీయము. ఎన్నికలలో వేసుకున్న ఖద్దరును అనంతరము తుంగల్లో త్రొక్కుటలో తృప్తిపడక ఏరు దాటినవారు తెప్ప తగులబెట్టినట్లు తన ధనదానములవల్లనే తాను గెలిచివానని విర్రవీగడం, కాంగ్రెసును తూలనాడడం ధనవంతులైన కాంగ్రెస్ శాసనసభ్యులకు ఇటీవల పుట్టిన తెగులు, ధనవంతులను నిలిపినగాని గెలవలేమను భయము, కాంగ్రెసునంటించి పార్టీమాత్రమే నామమాత్రంగా మిగిలిన నేటి కాంగ్రెసుకు పట్టిన కడపటిజాడ్యము. ఇట్టి దీనావస్థలో నున్న కాంగ్రెసుసంస్థను ధనవంతుల పెట్టుబడిదారుల "తొత్తు" అని కమ్యూనిస్టులు ఘీంకరించినపుడు మనమేమి చేయవలెనో తోచుటలేదు. ఈ అపవాదాన్ని తప్పించుటకైనా ఇనుమునబట్టి సమ్మెటపెట్లు తిన్న అగ్నివలె నిప్పులోయపైయున్న పవిత్రమైన కాంగ్రెసు నసకనికరించిరైనా కొన్నాళ్లపాటు పదలి దూరంగావుండడం భారతదేశ పెట్టుబడిదారుల ధనవంతులవిధ్యుక్తధర్మము. అంతేకాక కమ్యూనిస్టు కఠోరమైన హింసాత్మక అగ్నిగుండంలో మిడతలవలె ఆహుతి కాకుండ కొన్నాళ్ళపాటైనా కాంగ్రెసు పుణ్యమాఅంటూ బ్రతికియుండుటకు ఏకైక మార్గము. కేరళరాష్ట్ర స్థితిగతులను, రష్యా, చైనా, ఇండోచైనా, బర్మా, ఇండోనేషియా రీతుల్ని గమనించుట అంతిమ శరణ్యము. 'అరుంధతినిచూడని, వినోబావంటి పెద్దల మాటవినని, దీపనిర్వాణగంధాన్ని మూర్కొనని మోటారు మూర్ఖులకు ఈ సలహాలు రుచింపనిచో వారి గమ్యస్థానము ఎర్రసైబీరియాలోని ఘోరతరమైన నిర్బంధప్రవాస కబిరశిక్షలే. లేకుంటే యీ ధనవంతుల ఆక్రమణోరికలను త్రోసివేయజాలక, వారిని అదుపులో పెట్టజాలక, వారితో లాలూచీ పడ్డదని కాంగ్రెసును అనుక్షణము ఎత్తిపోస్తుండే నిందలకు బదులు చెప్పలేక నలిగిపోతుండే కాంగ్రెసుకు దాదాఅంటే నోరుతెరుస్తూ, కబ్బమంటే నోరుబిగిస్తూ పదవులకు మాత్రము అందరికన్న ముందుగా ఎగబడే కాంగ్రెసు ఐశ్వర్యవంతులు చేసిన ద్రవ్యసహాయమేది? సంపాదించిన ప్రజాబలమెక్కడ? ఖండాంతరాలనుండి వచ్చే కోట్లతో కుడిచికూర్చొని తన్నాగముల బుస్సుతుండే ఎర్రజెండాలవారి నెదుర్కొనుటకు ఏసి పార్టీ నిధులు? ఏరీ ప్రచారకులు? గడ్డివాములలోని జాగిలాలవలె కాంగ్రెసుపనులు తాము చేయలేక ఇతరులను చేయనీయక ఎన్నాళ్ళు ఈ కాంగ్రెసు సంఘాలను నీరు గుప్పిట్లోవుంచుకుంటారు?

## కాంగ్రెసు బలపడి బాగుపడేదెట్లా?

కాంగ్రెసులో క్రమశిక్షణ దివదివానికి క్షీణించిపోతున్నందుకు భూమిపరిమితి సంధానుగురించి ఒక్కొక్కమంత్రి ఒక్కొక్క విధంగా మాట్లాడుకుండడమే ప్రబలమైన తార్కాణము. రాష్ట్రాలలో, గెలిచిన రోజే మనది అని అనుకొంటూ దిమ్మరంగా ఎర్రకోటలో కూర్చొనగల నిబ్బరము, కాంగ్రెసుకు ఈనాడులేదు. ఉన్నా అది రాష్ట్రనాయకులకుగాని అగ్రనాయకులకుగాని శ్రేయస్కరము కాదు. కాంగ్రెసు పేరుతో నెహ్రూగారి మంగళినినిలిపి జమీందార్లనోడించిన కాలముపోయి ఊరుపేరులేని కమ్యూనిస్టు కుర్రకారుకుగూడ భయపడి సంచులు నిండజల్లగలవారికై ప్రాకులాడవలసిన దుర్గతి కాంగ్రెసుకు పట్టినది. గత యెన్నికల అనంతరము జరిగిన నాలుగు ఉపఎన్నికలన్నిటిలో ఆంధ్ర కాంగ్రెసు అవమానకరంగా ఓడింది. తదవ మార్చి తదవ కాంగ్రెసును పడగొట్టే తెలుగు ప్రజల వికారపు అలవాటు జ్ఞప్తియందుంచుకొనవలసిన సమయం సమీపిస్తున్నది. మంత్రి పదవులకొరకు చిల్లిజగడాలను పెంచుకుంటూ కోడిపుంజులవలె తగవులాడుకోవడం ఏ ప్రజలు సహించరు. నేడు ఈ పెద్దమనుష్యులు చేసే పొరపాట్లకు నిరంతరం పరితాప పడవలసిన యుపయాతన మనసంతతివారికై యుండగలదు. స్వలాభపరులైన కిరాతులకు పచ్చదిపాలను చూపించడం ఏం ప్రజాపరిపాలన? ఇంతకూ హైదరాబాదుకు తిరుపతి కొండకు మధ్యవుండే దూరం ఏపాటిది?

---


జనిగారైతు చందా

సంవత్సరంచందా రూ 6—50 న. పై.

అర్ధ సంవత్సరానికి రూ 3—50 న. పై.

విడి ప్రతి 12 నయాపైసలు


# శ్రీమద్రామాయణము

(15-వ పేజీ తరువాయి)

రక్కసులను శత్రువులోనికి చొరకుండ నెంటక పవతో నుండుండని యాజ్ఞాపించిరి. లక్ష్మణుండు మతింతకోపముచే స్వాధీనముతప్పి బలవంతముగా కోటలోనికి చొరబడుటకు ప్రయత్నించెను. అట్టితరి అంగదుండు విచారవదనముతోడ లక్ష్మణునికి ఎదురురాగా లక్ష్మణుండు వానిఁగని, "కుమారా! లోనికి చని నేనిచటకు వచ్చితినని మీ పినతండ్రి కెఱింగింపుము. రామునితమ్ముండు లక్ష్మణుండు తన అన్నగారి చింతకునోర్వ్వ నిన్నుఁజూడ వచ్చియున్నాఁడని చెప్పుము" అని తెలియఁజేయఁగా అంగదపుత్రుండు అంతఃపురములోనికేగి సుగ్రీవునితో వావార్త నెఱింగించెను.

సుగ్రీవుండు నిద్రాకామసుఖ పరవశుండైయుండుటచే అంగదుని మాటలు వినఁబడలేదు. అంత అంగదుండు చేయునది లేక గత్యంతరముకై మంత్రులతో నాలోచింపఁగా వారు సుగ్రీవుని మత్తునుండి లేవఁగొట్టుటకు నొక ఉపాయము నాలోచించిరి. వానరయోధులందరు నొక్కపెట్టున సింహనాదము చేయఁగా నా దెబ్బతో మత్తువదలిన సుగ్రీవుని మత్తును పాటంద్రోలి తెలివినొందించెను. అంగదాదులు అప్పుడు సుగ్రీవునికి లక్ష్మణుండు కోపావేశముతోడ ధనుర్ధరుండై కిష్కింధానగరద్వారము కడకు వచ్చియుండుటను తెలియఁజేసిరి. సుగ్రీవుండు అప్పుడాలోచించి మంత్రిసత్తములను గని, "మంత్రిపుంగవులారా! నే నెప్పుడు రామలక్ష్మణుల యెడ చెడ్డఁగా ప్రవర్తింపలేదే? వారికి ఎట్టి హాని తలపెట్టలేదే? అట్టితరి నా మిత్రులైన రామలక్ష్మణులు నాపై కినుకఁ బూనుటకు కారణమేమి? మిత్రుని కోపము నాకు భయమును గూర్చుచున్నది. లోకమున చెలికానిని సంపాదించుట సులభము కాని వాని మైత్రిని కాపాడుకొనుట అరుదు. నేను లేనిపముయము కనిపెట్టి నా విరోధి యెవ్వడో రామలక్ష్మణులకు నాపై లేనిపోని అభాండములు కల్పించి చెప్పియుండవచ్చును" అని సందేహించెను.

అంత సూక్ష్మగ్రాహియైన వానరోత్తముఁడు హనుమంతుఁడు రాజునకిట్లనియెను. "ఓ వానరుల ఱేఁడా! సమయానుకూలముగా రాజులకు ముఖ్యసంగతులను తెలియఁజెప్పుట మంత్రుల కర్తవ్యము గాన నేనిప్పుడు తమతో ఆవశ్యక కార్యమును మనవిఁ జేసెదను. నాపై ఆగ్రహింపకుఁడు. నీకు రాజ్యమును, సంపదను సంపాదించిపెట్టిన సన్మిత్రుని ఉపకారము నీవు మఱచియుండవు; అట్టి చెలికానికి నీవొసఁగిన వాగ్దత్తమును నెఱవేర్చుటకు జాగుచేయుచున్నావు. రాముని దురవస్థను మఱచితివి. వర్షాకాలము దాఁటిపోయెను. సీతాన్వేషణ సంకేతసమయము మీఱితివి గాన తప్పిదము నీపై నున్నది. కావున నీవు చేతులు జోడించి లక్ష్మణుని కడకేఁగి ఆతని కోపమును శమింపఁజేయుట యుక్తము. నీవలన తప్పుండుటచే రామలక్ష్మణులు నిన్ను నిష్ఠురములాడినను నీవు నన్ను తప్పుగా తలంపకుము. రాజా! ఇఁక జాగుసేయక వెంటనే రామకార్యమును నెఱవేర్చుటకు మనము ప్రయత్నింతము. ఇప్పుడు నీవు పరివారముగా బయలుదేరి లక్ష్మణుని కడకేగి ప్రార్థన వినయముతో ఆడినమాట చెల్లింపుము."

(సశేషము)


# అశోకా ఫ్లవర్ ఆఫ్ హెవెన్ టాల్కమ్‌పౌడర్ & స్నో



గగన కుసుమము వంటి ఈ అపూర్వ సౌందర్యోపకరణములు విజయా కెమికల్స్‌వారి సుదీర్ఘ పరిశోధనాఫలితముగా తమకు లభించుచున్నవి. నవీనమైన కెమికల్స్ వల్ల పరిమళద్రవ్యములవల్ల అత్యుత్తమముగా తయారైనవి. వీటి ఉపయోగం వల్ల మీ సౌందర్యమును ముఖవర్చస్సును ఇనుమడింపజేయును. ఉపయోగించిన అతిశీఘ్రకాలంలోనే వీటి గుణములు మీరు గమనించగలరు.

నేడే ఉపయోగింపుడు

విజయా కెమికల్స్-మద్రాసు

స్టాకిస్టులు:- రామా ఏజెన్సీస్ — నెల్లూరు.




# ★ సుగ్రీవుని అశ్రద్ధ ★

(గతసంచిక తరువాయి)

వర్షఋతువు ఆరంభ మయ్యెను. సీతాన్వేషణమునకు నాలుగు మాసములు ప్రతిబంధక మయ్యెను. రామచంద్రుఁడు సీతనుగూర్చి పరిపరి విధముల తలపోయుచు చింతాక్రాంతుఁడై యుండెను. కాలానుగుణముగా ఆకాశము దట్టమైన మేఘములచే నావరింపఁబడి వర్షించుచుండెను. ఆకాశము సూర్యకిరణముల ప్రభావముచే సముద్రజలముఁ ద్రావి తొమ్మిది నెలలు మోసిన గర్భరూపమయిన రసములకు ముఖ్యమైన జలమును ప్రవహించుచుండెను. పిల్లవాయువులతోఁగూడి సంజకెంజాయుల తోను, తెల్లని మబ్బులతోను నిండి కాంతా విరహమును పొందుచున్నట్లు ఆకాశము కన్పట్టుచుండెను. పర్వతమంతయు పువ్వు సుగంధముచే గుబాళించుచు వర్షధారలచే అభిషేకింపఁబడుచుండెను. వర్షించుటచే దుమ్మణఁగెను. శీతలవాయువులు వీఁచుచుండెను. పలురకముల నీటిపక్షులు పూలసరములవలె గగనమార్గమున విహరించుచుండెను. విశేషముగా ప్రాగిన మామిడిపండ్లు చెట్ల నూఁగుచుండెను. నదులు, ఏఱులు సమృద్ధి జలములతో ప్రవహించుచుండెను. పుడమి పైరుపచ్చలచే నొప్పారుచుండెను. మెఱపుల తళుకులు, మేఘగర్జనలు కెక్కెములతోఁ గూడి ఘీంకారములు చేయుచున్న గజముల మాడ్కి శోభిల్లుచుండెను. వనమునందు తుమ్మెదల ఝుంకారములు మధురమైన తంత్రీనాదమువలెను, కొలఁకులలోని కప్పల బెకబెకల నాదము నోటి తాళములవలెను, మేఘగర్జనములు మద్దెలవాద్యమువలెను వినఁబడుచు సంగీతపుఁగచ్చేరి జరుగుచున్నదా? యను భ్రమ గొల్పుచుండెను. నదులు గట్లు తెగి ప్రవహించుచుండెను. నీరంతయు పల్లములఁజేరి భూతల సమతలముగా గోచరించుచుండెను. దారులన్నియు ప్రవాహవేగములచే కప్పఁబడి యుండుటచే సంచారమునకు ఆటంకమయ్యెను.

వాలి మరణానంతరము కొంతకాలము వఱకు కిష్కింధలోని వానరులు వాలిని తలఁచుకొని పరితపించిరి. కాలక్రమమున సుగ్రీవుఁడు అన్ననుగూర్చి చింతనుమాని తన ప్రియభార్య రుమను, తారనుగూడి కామకేళిలో ఉల్లాసముగా తేలియాడుచుండెను. స్త్రీలోలుఁడై సుగ్రీవుఁడు రాజకార్యములందు బుద్ధి మాని, ధర్మార్థ సంగ్రహమును మఱచి, పరిపాలనాభారము నంతయు మంత్రులకు వదిలి వేసి విచ్చలవిడిగా రేయింబవళ్లు కాంతలఁ గూడి విహరించుచుండెను. రాముఁడు సీతకై విలపించుచుండిన వర్షాకాల మంతయు సుగ్రీవుఁడు అంతఃపురమునుండి అడుగు బయట పెట్టక ఆనందముగా గడిపివేసెను. కార్యాధురంధరుఁడైన హనుమంతుఁడుమాత్రము అనుక్షణము రామకార్యమునుగూర్చి తలపోయుచుండెను. ఇట్లుండ వర్షఋతువు గడిచిపోయెను. ఆకాశమున మబ్బులు తొలఁగిపోయెను. మెఱుపులు, ఉఱుముల సందడి అణఁగిపోయెను. చందు వెన్నెలతో అంతరిక్షము నిర్మలముగా నుండెను. వికసించిన పూవులు సువాసనలు వెదఁజల్లుచుండెను. పక్షుల కిలకిలారావములతో మఱల వనమంతయుఁ గళకళలాడుచుండెను.

అప్పుడు బుద్ధిశాలియైన హనుమంతుఁడు సుగ్రీవునకు రామకార్యమునుగూర్చి హెచ్చరించుటకు తగిన సమయమని తలఁచి సుగ్రీవుని పాలికిఁజని ఇంపైన మాటల నిట్లనియెను. "వానరేంద్రా! వంశపరంపరగా వచ్చిన నీ పూర్వీకుల రాజ్యమును సంపదను బొందితివి. కాని మిత్రకార్యము శేషించియున్నది. సమయానుకూలముగా స్నేహితుల కోరికలను సఫలము చేయువానికి కీర్తి, పరాక్రమము, రాజ్యసంపద హెచ్చును; ఎట్టివాఁడైనను స్వీయ విషయములను, తన యానందమును విడనాడి తానొనర్చిన ప్రతిజ్ఞ చొప్పున తన మిత్రకార్యమును నెఱవేర్పవలయును. అప్పుడే రాజు నిష్కళంకమైన అధికారమును, ప్రజాదరణను పొందఁగలఁడు. సుగ్రీవా! ప్రస్తుతము నీవు రామకార్యమును పూర్తిచేయవలసిన సమయ మాసన్నమైనది. నియమితకాలమునకు పూర్వమే ప్రతిజ్ఞను నెఱవేర్చుట అత్యుత్తమము. కాని కాలమతిక్రమించి చేయుట సమంజసముకాదు. నియమిత కాలమున దప్పి ప్రతిజ్ఞ నెఱవేర్చినను ప్రయోజనములేదు. ఎట్టి సమయమునను ఆలస్యము జరుపరాదు. రాముఁడు ప్రేరణ చేయకమునుపే, మనము రామకార్యము నారంభించుట ధర్మము. కాని మిత్రుఁడు తనకుచేసిన ప్రతిజ్ఞను మఱల జ్ఞప్తి చేయునంతవఱకు కాలయాపన చేయుటతగదు. సన్మార్గుఁడవైన నీకిదంతయు మున్నే తెలియును. రాముఁడు నీకు సాయముఁజేసి ఉపకారము చేసియుండెను. కావున నీవు ప్రత్యుపకారము చేయవలసిన సమయమాసన్న మాయెను. రాముఁడు సద్వంశోద్భవుఁడు; అపారమైన ఓరిమి గలవాఁడు; కాఁబట్టి ఆలస్యము జరిపి మనము ఉపేక్ష చేయుట న్యాయ్యముగాదు. వానకాలము దాటిపోయెను. గాన మనము వెంటనే కార్యాచరణులము కావలయును. వానరుల రేఁడా! నీకు చేసిన వాగ్దత్తము ప్రకారము రాముఁడు ప్రాణాపాయమైనను, లేనిపోని నింద తనకు సంప్రాప్తమగుచున్నను నీ శత్రువును పరిమార్చెనుగదా? అట్టి ఉత్సాహముతోడనే మనము మన వాగ్దత్తము నెఱవేర్పవలయును. నీవు మాకు సీతాన్వేషణమునకు త్వరితముగా నానతిమ్ము" అని హెచ్చరించెను.

హనుమంతుని అభిప్రాయముతో సుగ్రీవుఁ డంగీకరించి, సమయోచితముగా ఆలోచన నొసఁగిన మారుతిని అభినందించి వెంటనే సైన్యాధ్యక్షుఁడైన నీలుని రావించి, "ఓయీ, సేనాధిపా! ముల్లోకములను ఆమూలాగ్రముగా వెదకి సీతను కనిపెట్టవలయును. కాన వేగిరపరులు, ఉత్సాహవంతులైన వానర యోధులను వేగిరమే ఇచ్చటికి వచ్చి చేరునట్లానతిమ్ము. సమీపమున నున్న సేనలన్నిటిని శీఘ్రముగా ఆయత్త పఱుపుము. నేఁడు మొదలు పదునైదు దినములలోపల నిటవచ్చి చేరనివానికి మరణదండన విధింపఁబడును. నీవును వృద్ధులైన వానరముఖ్యులను, అంగదుని తోడ్కొని రమ్ము." అని ఆజ్ఞాపించి మఱల అంతఃపురమును జొచ్చెను.

రామలక్ష్మణులు వర్షఋతువంతయు ప్రస్రవణ పర్వతగుహలో గడిపిరి. వానకాలము దాటిన పిదప శరదృతువు ప్రవేశించెను. వనప్రదేశమంతయు ప్రకృతి సౌందర్యముతో కళకళలాడుచుండెను. సీత వియోగముచేఁగుందుచున్న రామునికి ప్రకృతిశోభ మదనతాపము రగిలించెను. రాక్షసులచేఁ జిక్కిన సీతనుగూర్చి రాముఁడు పదింపది చింతించుచు, లక్ష్మణునిఁజూచి, "సౌమిత్రీ! సృష్టియంతయు జీవకళతో నుట్టిపడుచు పరమానందభరితమైయున్నది. ఇట్టి సంతోష సమయమున నా సీత దురవస్థలో చిక్కుకొని దురపిల్లుచుండెనుగదా! ఆమె ఈ దండకలో నున్నప్పుడు అంతఃపురోద్యానములో విహరించునట్లు ఉల్లాసముగా సంచరించెడిది కాని ఈ గట్టినేలను ముళ్లకంపలను లక్ష్యపెట్టెడిదికాదు. కాని నేఁడు నా ప్రియ ఏ స్థితిలో చిక్కుకొన్నదోగదా? కృతఘ్నుఁడైన సుగ్రీవుని సాయమునకై నేనెదురుచూచుచుంటిఁగదా? ఆ వానరరాజు కామపరవశుఁడై మద్యమునఁగ్రోలుచు నాకొసఁగిన ప్రతిజ్ఞను మఱచిపోయెను. ఆ దురహంకారి కాలమును గుణింపక తుచ్ఛసుఖములకు లోనై మదమెక్కి ప్రవర్తించుచున్నాఁడు. కాన నీవు వెంటనే కిష్కింధాపురమునకుఁ బోయి సుగ్రీవునిఁగని నా మాటలుగా ఇట్లు చెప్పుము.

"ఓ సుగ్రీవా! లోకమున ఎవఁడు తనకు మేలుచేసినవారికి, యాచకులకు, యోగ్యులకు అడిగినదానిని ఇచ్చెదనని తరువాత మాట తప్పునో అట్టివాఁడు మానవాధముఁడు. వాగ్దత్తము ప్రకారము మంచిదైనను, చెడ్డదైనను ఆ కార్యమును జరిపించువాఁడు లోకమున సత్తముఁడు. ఉపకారము చేయించుకొని అవసరము వచ్చినప్పుడు వానికి ప్రత్యుపకారము చేయనట్టి కృతఘ్నుఁడు చచ్చినవాని శవమును కుక్కలు ముట్టవని" చెప్పుము.

లక్ష్మణా! ఇంకను వాని కిట్లు తెలుపుము. "వాలి హతుఁడై ఏమార్గమునఁ జనెనో ఆమార్గమందలి కవాటములు ఇంకను తెఱువఁబడియున్నవి. ఆ మార్గమును నీవు అనుసరింపకుము. వాగ్దత్తమును చెల్లించి సఫలము గావింపుము. దయమాలి మిత్రుల నుపేక్ష చేయువానికి నాశనము తథ్యము. రాముని తీక్ష్ణబాణములను మఱువవలదు. వర్షఋతువు నాలుగుమాసములు గడిచిపోయెను. ఈ నాలుగుమాసములు రాముఁడు నాలుగు యుగములుగా గడిపెను. కాని నీవు ఉల్లాసముతో తేలియాడుచు నాలుగు క్షణములుగా గడిపివేసితివి! నీవు నిష్కారణముగాఁజేయు ఆలస్యము రాముని కోపమును రెట్టించి నిన్ను యమపురి కంపఁగలదు. వాలిని చూడఁబోఁగలవు. అని చెప్పుము" అని రాముఁడు సుగ్రీవునిపై సాగ్రహముతోడ పలికెను.

అన్నమాటలు విని సౌమిత్రి సుగ్రీవునిపై మఱింత మండిపడుచు "ఆడినమాట తప్పిన నీచాధముఁడైన సుగ్రీవుని నేనిప్పుడే సంహరించి వచ్చెదను. వాలిపుత్రుఁడు అంగదుఁడు సీతాన్వేషణము చేయుఁగాక" అని ఆవేశమున పలుకఁగా లక్ష్మణుని ముక్కోపమును తొందరపాటు గ్రహించిన రాముఁడు వాని శాంతపఱచి "నాయనా! తొందరపాటు పనికిరాదు. నీవంటి సజ్జనుఁడు మిత్రసంహారమువంటి పాపకార్యము నొనర్పరాదు. కోపమువచ్చినప్పుడు ఎవఁడు దానినోర్పుతో నణఁచుకొనునో వాఁడు పురుషశ్రేష్ఠుఁడు. కాన నీవు మిత్రధర్మమును మఱవక పూర్వపుఁ బ్రేమతోడనే ఆతనికి బాగు చేయుట తగదని చెప్పి వాని తప్పిదమును తెలియఁజెప్పుము. అంతియేకాని నీవు కఠినముగా ప్రవర్తింపవలదు" అని బుద్ధిచెప్పెను.

అన్నయానతిమేరకు లక్ష్మణుఁడు బయలుదేఱి కిష్కింధానగరద్వారము చెంతకు చేరఁగా అచ్చట దుర్గరక్షకులైన వానరయోధులు కోపోద్దీపితుఁడై యున్న లక్ష్మణుని నిఁగాంచి శత్రువని తలఁచి కొమ్మలను, చెట్లను పెకలించి లక్ష్మణునిపై విసరిరి. లక్ష్మణుఁడు మఱింత ఆగ్రహముతోడ అగ్నిహోత్రుని పగిది ప్రజ్వరిల్లుచుండ వానరులు భయంపడి గడగడవణఁకుచు అంతఃపురమునకుఁ బోయి సుగ్రీవునికి లక్ష్మణుఁడు కోపముతోడ వచ్చియున్నాఁడను వార్త నెఱింగించిరి. ఆ సమయమున సుగ్రీవుఁడు మద్యపానముచే మత్తెక్కి కాంతలతో కామపరవశుఁడై రమించుచుండుటచే వానరవీరుల మాటలు చెవికెక్కలేదు. అప్పుడు మంత్రులు ద్వి

—కొరవ 14-వ పేజీలో

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోన్ నెం. 71354 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణి డిపో
మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, కుష్ఠువాతం, నరాలు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధమునుమాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకు మించినది ప్రపంచములో లేదు.
ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్ పోస్టేజి వేరు.
"ఆయుర్వేద కేసరి" - "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య
పక్షవాత స్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 233, కాకర్లవారివీధి - నెల్లూరు.

Telegrams: "STOCKISTS"    ప్రపంచ ప్రసిద్ధి పొందిన    Telephone: 75.

# న్యూ ఫోర్డుసన్ మేజరు డీసెల్ ఆయిల్

# ట్రాక్టర్సు

శక్తివంతమైనవి, పెట్టుబడితక్కువ, అయిలుఖర్చు తక్కువ, మన్నిక ఎక్కువతో, పోషణఖర్చు తక్కువ వ్యవసాయపు పనులు, యితరపనులు సులువుగా చేసుకొనుటకు అనుకూలత, మేటి అనిపించుకోబడినవి.

## ఆస్బెస్టాస్ శీమెంటు రేకులు

చల్లదనమునకు, గట్టితనమునకు, అందమునకు, అగ్ని ప్రమాదము లేకుండుటకు సదావాడుడు.

హైదరాబాదు ఆస్బెస్టాస్ శీమెంటుప్రాడక్ట్సు లిమిటెడ్

—: స్టాకిస్టులు :—

యం. పెంచలయ్యశెట్టిఅండ్‌బ్రదర్సు

సంతపేట - నెల్లూరు.

Authorised Dealers for Nellore & Guntur Dts.

## యం. పెంచలయ్యశెట్టి అండ్ బ్రదర్సు

సంతపేట — నెల్లూరు

నెల్లూరు జిల్లా

## కో-ఆపరేటివ్ హోల్‌సేల్‌స్టోర్సు లిమిటెడ్

స్థాపితం :: 1943.

ఆఫీసు : స్టోనుహౌస్‌పేట
టెలిగ్రాం : 'NELSTORES'
టెలిఫోను : 73.

★

వర్కుషాపు :
ఏ. సి. సుబ్బారెడ్డిరోడ్డు
టెలిఫోను : 173.

- శాశాకంపెనీవారి లారీలకు - బస్సులకు వుపయోగపడు మెర్సిడిస్ బెంజ్ O. H. 312 క్లచ్-గేర్ బాక్సులంతో సహా ఇన్‌స్టలేషన్ డీజల్ ఇంజన్లు.
- జాన్‌డీర్ ట్రాక్టర్లు - ఆయిల్ ఇంజనులు - పంపింగుసెట్లు - డేవిడ్ బ్రౌన్ ట్రాక్టర్లకు షేర్ పాయింట్లు.
- జి. ఇ. సి. కంపెనీవారి సిల్వర్ ఎక్సైడ్ బాటరీలు.
- డన్‌లప్ - గుడ్ ఇయర్ - ఫైర్‌స్టన్ టైర్లు మావద్ద దొరకును.

స్టోర్సు వర్కుషాపు ప్రభుత్వంచే గుర్తించబడింది - ప్రభుత్వ జీపులు - వ్యానులు - ట్రాక్టర్లు - లారీలు - పంపులు వగైరాలు రిపేర్లు సర్వీసింగు మావర్కుషాపులో చేయబడుచున్నవి.

ఆహార ధాన్యాలు - కాఫీగింజలు - పలసరకులు -

వ్యవసాయ పరికరములు - రసాయనిక ఎరువులు

ఇతర దేశములనుండి దిగుమతి చేయబడిన - ఫ్లాస్కులు, ప్లేట్లు, రేజర్లు, హోల్డర్లు, టీ సెట్లు, కత్తెర్లు, హాట్లర్లు వగైరాలు.

కల్తీలేని మొదటిరకం బియ్యం మావద్ద దొరకును

ఎ. శ్రీరామమూర్తి,
(కో-ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారు)
కార్యదర్శి.

ఏ. సి. సుబ్బారెడ్డి,
ఎం. ఎల్. ఎ.
ప్రెసిడెంటు.

## C. Lakshminarasimham, Sons & Co.,

BURMAH - SHELL - AGENTS

NELLORE & GUDUR

*wish all their customers*
*a Happy and Prosperous*

# *New Year*

★

*Dealers in:*

Petrol, Powerine, H. S. D. Crudoil, Kerosene & Lubricants
Shell Motor Oils & Shell Chemicals

OUR PETROL AND H. S. D. PUMPS.

*At :-*

1. KASTURIDEVI VIDYALAYAM-NELLORE
2. KODAVALUR
3. GUDUR
4. NAYUDUPET
5. SULLURPET.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St. Nellore.